ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



ప్రభాత వార్త

బుధవారం 14, జనవరి 2026 16 పేజీలు



2వ పేజీలో...

## నేడు భోగభాగ్యాల భోగి పండుగ

ఖమ్మం కల్చరల్ జనవరి 13
ప్రభాతవార్త

సంక్రాంతి పండుగలు భాగంగా భోగభాగ్యాల భోగి పండుగను ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలు బుధవారం జరుపుకొనున్నారుసంక్రాంతి మూడు రోజుల పండగ, తొలి రోజు భోగి పండుగ జరుపుకోనున్నారు. భోగి పండుగ రోజు



నాగార్జునసాగర్ ఎడమకాల్వపై లిఫ్ట్‌తో సాగునీటి సమస్యలు పరిష్కారం అయినది

33కేవీ సబ్‌స్టేషన్- వి.వెంకటాయపాలెంలో ప్రారంభం

2400 ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ - 33 చెరువులకు జీవం

గోదావరి జలాలతో వచ్చే సంవత్సరం చెరువుల నింపుతాము

రైతులకు యూరియా కొరత లేదు - సన్నరకం ధాన్యానికి బోనస్ ప్రత్యేకత

రఘునాథపాలెం అభివృద్ధి పథంలో..

విద్య, వైద్య వసతుల మరింత విస్తరణ

మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

## ఆయిల్ పామ్ సాగులో తెలంగాణ అగ్రస్థానమే లక్ష్యంగా : మంత్రి తుమ్మల

### మంచుకొండ ఎత్తిపోతల పథకం ఏడాదిలోనే పూర్తి చేశాం

ఖమ్మం బ్యూరో, జనవరి 13 : ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ అభివృద్ధిని ప్రథమ కర్తవ్యంగా తీసుకుని ముందుకు సాగుతుందని, ముఖ్యంగా ఆయిల్ పామ్ సాగులో తెలంగాణను దేశంలో అగ్రస్థానంలో నిలపడం లక్ష్యమని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు.మంగళవారం



2వ పేజీలో...



2వ పేజీలో...

## రాష్ట్రంలో జిల్లాలను శాస్త్రీయంగా తిరిగి వ్యవస్థీకరిస్తాం

రాష్ట్రాన్ని అగ్నిగుండం చేస్తామంటున్నా కేటీఆర్

అగ్నిగుండాన్ని ఎలా మళ్లించాలో మాకు బాగా తెలుసు

సర్పంచుల సన్మానోత్సవంలో రెవెన్యూ మంత్రి పొంగులేటి

సత్తుపల్లి జనవరి 13
ప్రభాతవార్త

రాష్ట్రంలో గత ప్రభుత్వం ప్రజాభిప్రాయం లేకుండా శాస్త్రీయ బద్ధంగా కాకుండా ఇష్టానుసారంగా కొత్తగామండలాలు, డివిజన్ల , జిల్లాలను, ఏర్పాటు చేశారని రాష్ట్ర రెవిన్యూ గృహ నిర్మాణ శాఖామంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. తాము రాష్ట్రంలో జిల్లాల వ్యవస్థను ప్రజాభి ప్రాయం కనుగునంగా, అసెంబ్లీలో చర్చి పెట్టి, సిట్టింగ్ న్యాయమూర్తుల నివేదికల ఆధారంగా శాస్త్రీయబద్ధంగా జిల్లాలను ఏర్పాటు చేస్తామని ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి అన్నారు. నియోజకవర్గస్థాయిలో ఐదు మండలాల్లో ఇటీవల గెలుపొందిన అధికార కాంగ్రెస్ పార్టీకి చెందిన నూతన సర్పంచులు ఉపసర్పంచ్ల లను సత్తుపల్లి రాణి ఫంక్షన్ హాల్ లో స్థానిక ఎమ్మెల్యే డాక్టర్

## అంతా మా ఇష్టం..

అశ్వాపురం, ప్రభాతవార్త జనవరి 13

అశ్వాపురం మండల కేంద్రంలోని డ్రైనేజీ,సెంటర్ లైటింగ్,రోడ్డు విస్తరణ పనులలో నిరక్ష్యప్లు నీలిజాడలు తవ్వేకొద్దీ కనిపిస్తున్నాయి.పటేల్ పట్వారీ మా పట్టే,ఏమి చేస్తావో చేయి అన్నట్లు,అధికారులు ప్రజా ప్రతినిధులు మా పట్టే ఉన్నారు అని అదే క్రమంలో నిర్మిస్తున్న నిర్మాణాలు.సుమారు నాలుగు కోట్ల రూపాయల నిర్మాణ వ్యయంతో చేపట్టిన పనులలో నాణ్యతకు తిలోదకాలు ఇస్తూ నిర్మిస్తున్న వైనం తెలతెల్లమవుతుంది.ఏమాత్రం కూడా నిర్మాణానికి సంబంధించిన నాణ్యత,నియమ నిబంధనల ను తుంగలో తొక్కి కోట్ల రూపాయల ప్రజా ధనాన్ని నిరుపయోగపరుస్తునారు.అంతా మా ఇష్టం అంటూ ఇష్టం వచ్చిన రీతిన అర్ధం పర్ధం లేని

ఆర్ అండ్ బి సొమ్ము అనాధ అయిందా...?

మట్టిలో మతలబు ఏమిటి..?

నిర్మాణంలో తవ్విన మట్టి ఎక్కడ..?

రాబోయే వర్షాకాలంలో రోడ్డు మీద నీళ్లు డ్రైనేజీ లోకి వెళ్తాయా...?

డ్రైనేజీ లోంచి రోడ్డు మీదకు వస్తాయా......?

మిషన్ భగీరథ పైప్ లైన్ సాకు గా చూపిస్తున్నారా....!

తిలా పాపం తలా పిడికెడా.....!

ఎవరి వాటా ఎంత......?



2వ పేజీలో...

## ఆయిల్ పామ్‌లో సాగులు తెలంగాణ అగ్రస్థానమే లక్ష్యంగా మంచుకొండ ఎత్తిపోతల పథకం ఏడాదిలోనే పూర్తి చేసాము

(మొదటి పేజీ తరువాయి..)

రఘునాథపాలెం మండలం వి.వెంకటాయ పాలెంలో నిర్మించిన 33/11 కేవీ సబ్‌స్టేషన్, మంచుకొండ ఎత్తిపోతల పథకాన్ని మంత్రి తుమ్మల, పోలీస్ కమీషనర్ సునీల్ దత్, అదనపు కలెక్టర్లు పి.శ్రీజ, పి.శ్రీనివాసరెడ్డి తో కలిసి ప్రారంభించారు.ఏడాదిలోనే హామీ నెరవేర్చాంగత ఏడాది ఇదే రోజు మంచుకొండ పథకం శంకుస్థాపన సమయంలో రైతులకు ఇచ్చిన హామీ ప్రకారం ఏడాది నిండకముందే సాగునీరు ఇచ్చేలా పనులు పూర్తి చేశామని మంత్రి గుర్తుచేశారు.నాగార్జునసాగర్ ఎడమకాల్వపై లిఫ్ట్ ఏర్పాటు చేసి రఘునాథపాలెం, చుట్టుపక్కల గిరిజన, చిన్నసన్నకారు రైతులకు సాగునీరు అందించామన్నారు.తాను రాజకీయాల్లోకి వచ్చినప్పటి నుంచి 300పైగా లిఫ్టులు ఏర్పాటు చేశానని, మంచుకొండ పథకం ఎన్‌ఎస్పీ పై చివరి లిఫ్ట్ గా నిలుస్తుందని చెప్పారు.వచ్చే ఏడాది గోదావరి జలాలతో చెరువుల నింపుసీతారామ ఎత్తిపోతల పథకం పూర్తి అయితే గోదావరి జలాలు పుష్కలంగా అందుతాయని,"ఇప్పుడు కృష్ణాజలాలతో నింపిన చెరువులను.. వచ్చే ఏడాదికి గోదావరిజలాలతో నింపుతాం" అని మంత్రి తెలిపారు.బుగ్గవాగు పూర్తి అయితే లిఫ్ట్ అవసరమే లేదుబుగ్గవాగు ప్రాజెక్ట్ పూర్తి అయితే ప్రాంతంలోని చెరువులు లిఫ్ట్ లేకుండానే గ్రావిటీ ద్వారా నిండే అవకాశం ఉందని మంత్రి వివరించారు.రఘునాథపాలెం అభివృద్ధి రాష్ట్రార్‌లోరఘునాథపాలెం మండలం లో వైద్య కళాశాల, యంగ్ ఇండియా సమీకృత గురుకులం, స్వామి నారాయణ విద్యాసంస్థలు ఏర్పాటుతో చదువు, వైద్య సేవలు మెరుగవుతున్నాయని చెప్పారు.పోలీస్ స్టేషన్, రవాణా, త్రాగునీటి సౌకర్యాలు ప్రతిపక్షంలో ఉన్నప్పటికీ తీసుకొచ్చానని గుర్తుచేశారు.రైతులకు హామీలు – యూరియా కొరతే లేదురాష్ట్రంలో ఎటువంటి యూరియా కొరత లేదని, దేశంలో ఎక్కడా లేని విధంగా సన్నరకం ధాన్యానికి బోనస్ ఇస్తున్నామని మంత్రి తెలిపారు.గత పాలకులు చేసిన నష్టాలను సరిచేస్తూ ప్రస్తుత ప్రభుత్వం విద్య, వైద్య రంగాలలో పెద్దపాటి సంస్కరణలు చేస్తోందన్నారు.ఆయిల్ పామ్‌తో రైతుకు ద్విగుణలాభంనేషనల్ ఎడిబుల్ ఆయిల్ మిషన్ కింద ఆయిల్ పామ్ పంట అత్యంత లాభసాటిదని,"ప్రస్తుతం విదేశాలకు వెళ్తున్న లక్ష కోట్లు మా రైతులకు రావాలి" అని మంత్రి పిలుపునిచ్చారు.66 కోట్లతో 2400 ఎకరాలకు జీవంఅదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ మంచుకొండ పథకం ద్వారా 2400 ఎకరాల ఆయకట్టు స్థిరపడిందని,33 చెరువులు నిండుతున్నాయని తెలిపారు.పోలీస్ కమీషనర్ సునీల్ దత్ మాట్లాడుతూ ఏడాదిలో ఇంత భారీ పనులు పూర్తి చేయడం అరుదని అన్నారు. అదనపు కలెక్టర్ శ్రీజ, స్థానిక ప్రజాప్రతినిధులు కూడా మాట్లాడారు. అధికారులు, ప్రజాప్రతినిధులు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రాష్ట్రంలో జిల్లాలను శాస్త్రీయంగా తిరిగి వ్యవస్థీకరిస్తాం

(మొదటి పేజీ తరువాయి..)

మట్టా రాగమయి దయానంద్, లా ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా సన్మానం చేసి సత్కరించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ అధికారం కోల్పోయేటప్పటికి మాజీ మంత్రి కేటీఆర్ మతిభ్రమించి నోటికి వచ్చినట్లు అధికారం కోసం రాష్ట్రాన్ని అగ్నిగుండం చేస్తాం, రేపు జరగబోయే మున్సిపల్ ఎన్నికలు ప్రభుత్వానికి సెమీ ఫైనల్స్ అనిఇస్తానుసారంగా మాట్లాడటం ఇటీవల జరిగిన జూబ్లీహిల్స్ ఎన్నికల్లో ప్రజలు ఆ పార్టీకి బుద్ధి చెప్పిన సిగ్గు రాలేదని మంత్రి పొంగులేటి కేటీఆర్ పై ఇరుసుకుపడ్డారు. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గత సర్పంచుల ఎన్నికలు కన్నా ఆత్యధిక స్థానాలుగెలుచుకోబోతున్నామని మంత్రి పొంగులేటి జోస్యం చెప్పారు. జూబ్లీహిల్స్ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి రెఫరండం అన్నారు, ఎమ్మెల్యేగా అత్యధిక మెజార్టీతో నవీన్ యాదవ్ ను ప్రజలు గెలిపించారని మంత్రి గుర్తు చేశారు. ప్రజల ఆలోచన కనుగొనంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలన రాష్ట్రంలో కొనసాగుతుందని, రాష్ట్రంలో మాట్లాడే నైతిక హక్కు కేటీఆర్ కు లేదని ఈ సందర్భంగా పొంగులేటి అన్నారు. నూతనంగా గెలుపొందిన సర్పంచులు గ్రామాల్ని అభివృద్ధి బాటలో నడిపించి మంచి పేరు తెచ్చుకోవాలని నూతన సర్పంచ్లను ఈ సందర్భంగా మంత్రి కోరారు. గ్రామాల అభివృద్ధి కోసం స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానందు, మంత్రిగా తాను మీకు ఎల్లప్పుడూ సహాయ సహకారాలు అందిస్తామని నూతన సర్పంచ్లకు మంత్రి హామీ ఇచ్చారు. రెండేళ్ల కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ప్రజలకు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు అందించడం వల్లే నియోజకవర్గంలో 60 శాతం పైగా సర్పంచులను ప్రజలు గెలిపించారని ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్లు అన్నారు. గ్రామాల అభివృద్ధి కోసం సర్పంచులకు తాము ఎల్లవేళలా అందుబాటు లో ఉంటూ జిల్లా మంత్రులైన బట్టి విక్రమార్క,పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరావులా సహాయ సహకారాలతో అభివృద్ధి చేద్దామని వారన్నారు.

ఈ కార్యక్రమంలోనియోజకవర్గంలోని ఐదు మండలాల నుంచి దాదాపు 100 మంది సర్పంచ్, ఉప సర్పంచ్లు లను సన్మానించి మెమెంట్ లను, ఎమ్మెల్యే దంపతుల సమక్షంలో మంత్రి అందించారు.

ఈ కార్యక్రమంలో ఖమ్మం ఎంపీ ఆర్ రఘురాంరెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద విజయ్ కుమార్, సత్తుపల్లి కల్లూరు ఏఎంసీ చైర్మన్లు దోమ ఆనంద్ బాబు, నీరజ చౌదరి, బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్, సత్తుపల్లి ఏం సూరి మండల పార్టీ అధ్యక్షులు శివ వేణు, కాసర్ల చంద్రశేఖర్ రెడ్డి, సోమిరెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్పర్సన్ తోట సుజులా రాణి, కాంగ్రెస్ నాయకులు చల్లగుండ్ల నరసింహారావు, ఆర్యవైశ్య మండల అధ్యక్షులు వందనపు సత్యనారాయణ, భీమ్ రెడ్డి సుబ్బారెడ్డి,దొడ్డ శ్రీనివాసరావు, కమలపాషా, పింగళి శామ్యూల్, తదితరులతో పాటుఐదు మండలాల నుంచిసర్పంచులు ఉప సర్పంచ్లు హాజరైనవారిలో ఉన్నారు.

## అంతా మా ఇష్టం..

(మొదటి పేజీ తరువాయి..)

నిర్మాణాలు చేపడుతున్నారు.అధికారుల పర్యవేక్షణ కరువైపోయింది.రోడ్డు విస్తరణ పనులు చేపట్టి నిర్మించినాక రోడ్డు మీద నిలిచే వర్షపునీరు డ్రైనేజీ లోకి వెళ్ళటానికి సరియైన లెవెల్ తో డ్రైనేజీ నిర్మించక రోడ్డు కంటే ఎత్తులో డ్రైనేజీ ని నిర్మించారు.నిర్మించిన డ్రైనేజీ కూడా నాణ్యత లోపంతో డ్రైనేజీ మీద వేసిన స్లాబు పగిలిపోతుంది. ఆ డ్రైనేజీ నిర్మించినప్పుడే కొంతమంది పెద్దలు డ్రైనేజీ అంత ఎత్తులో నిర్మిస్తున్నారు నీళ్లు ఎట్లా వెళ్తాయి దానిలోనికి అని అడగగా సంబంధిత అధికారులు రోడ్డుని హై లెవల్ గా నిర్మిస్తామని తెలియచేశారు.కానీ అలా చేయకపోగా యధావిధిగా పాత రోడ్డు లెవెల్ లోనే రోడ్డు విస్తరణ పనులు చేస్తున్నారు.ఈ కారణంగా సుమారు మీటర్ ఎత్తులో నిర్మించిన డ్రైనేజీ కి అర మీటర్ దిగువన రోడ్డు మీద నీళ్ల పోవటానికి రంధ్రం చేయటంతో రాబోయే వర్షాకాలంలో రోడ్డు మీద నీళ్ల డ్రైనేజీ లోకి వెళ్ళటం ఏమోకానీ డ్రైనేజీ లోని నీళ్లు రోడ్డు మీదికి రావటం మాత్రం పక్కా.ఈ విషయం పై అధికారులను వివరణ కోరగా డ్రైనేజీ కింద మిషన్ భగీరథ మెయిన్ పైప్ లైన్ ఉందని అందుకే లోతు తవ్వకుండా పైన నిర్మించామన్నారు.కొండనాలుకకు మందేస్తే ఉన్న నాలుక వూడిందన్నట్లు ప్రజా అవసరాల నిమిత్తం డ్రైనేజీ ని నిర్మించమంటే ఉపయోగం లేకుండా భూమి పైన డ్రైనేజీ ని నిర్మించటం బహుశా ఈ ప్రాంత చరిత్రలో తొలిసారి కావచ్చు.అక్కరకు రాని సగం పై భాగం డ్రైనేజీ నిర్మాణానికి కోట్ల రూపాయలు ప్రజాధనం ఖర్చుపెట్టి దుర్వినియోగం చేస్తున్నారని,అదేమి పని తీరు అని,ఇదేనా అధికారుల పర్యవేక్షణ అని ప్రజలు చర్చించుకోవడం గమనార్హం.రోడ్డు విస్తరణ పనుల్లో వీరు చేసిన జాప్యానికి రోడ్డు మధ్యలో సెంటర్ లైటింగ్ కొరకు ఏర్పాటు చేసిన డివైడర్ లు ట్రాఫిక్ రద్దీ తో భారీ వాహనాలు తగిలి కొంత మేరకు డామేజ్ అయినది.భారీ వాహనాల తాకిడితో కదిలిన కాంక్రీట్ గోడలను మళ్ళీ పునర్నిర్మిస్తారా,లేదా దానికే సిమెంటు పూత పూస్తారా అనే అనుమానం కూడా లేకపోలేదు,ఒకవేళ అదే జరిగితే ఈ నిర్మాణం ఎన్ని రోజులు ఉంటుంది.అంతే కాకుండా డ్రైనేజీ నిర్మాణం చేసేటప్పుడు,డివైడర్ లు నిర్మాణం చేసేటప్పుడు తీసిన మట్టి,రోడ్డు విస్తరణ పనులు చేపట్టినప్పుడు తీసిన లక్షల రూపాయల విలువ గల మట్టి ఎటుపోయింది.ఆ శాఖ అధికారుల సమక్షంలో స్టాకు పెట్టారా,ఎక్కడైనా రోడ్డు నిర్మాణానికి వాడారా, ప్రైవేటుగా అమ్మారా,అమ్మితే ఆ సొమ్ము నిబంధనల ప్రకారం ప్రభుత్వానికి చేరిందా,లేదా గుత్తేదారు,అధికారులు కలిసి అమ్ముకున్నారా, ఆర్ అండ్ బి శాఖ సొమ్ము అనాధ అయిందా. కంచే చేను మేసిందా అన్న మీమాంస కూడా ప్రజల్లో ఉంది.

ఇంత జరుగుతున్నా కోట్ల రూపాయల పనులు జరుగుతున్నపుడు పర్యవేక్షించాల్సి న అధికారులు,ఇంత ప్రజాధనం బూడిదలో పోసిన పన్నీరు అవుతుంటే బాధ్యతగా విధులు నిర్వర్తించాల్సి న అధికారులు ఎక్కడున్నారు.దీనిలో మతలబు ఏమిటి,వారి మోనానికి అర్థం ఏమిటని,ఇప్పటికైనా అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటించి ప్రజలందరికీ అనుగుణంగా,ప్రజా అవసరాలు తీర్చే విధంగా నిర్మాణాలు చేపట్టి ప్రజా ధనాన్ని దుర్వినియోగం కాకుండా చూడాలని,సంబంధిత ఆర్ అండ్ బి శాఖ ఉన్నత అధికారులు చొరవ తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.



## నేడు భోగభాగ్యాల భోగి పండుగ

**ఖమ్మం కల్చరల్ జనవరి 13 ప్రభాతవార్త**

సంక్రాంతి పండుగలు భాగంగా భోగభాగ్యాల భోగి పండుగను ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలు బుధవారం జరుపుకొనున్నారుసంక్రాంతి మూడు రోజుల పండగ, తొలి రోజు భోగి పండుగ జరుపుకోనున్నారు. భోగి పండుగ రోజు తెల్లవారుజామునే భోగి మంటలు రాజేసి పండుగ జరుపుకుంటారు ఆ భోగి మంటల్లో పాత వస్తువులు పారేస్తారు. భోగి పండుగ రోజు తెల్లవారుజామునే భోగి మంటలు వేసి, ఆ మంటల్లో పాత వస్తువులు వేస్తారు, పిల్లలకు భోగిపళ్ళు తలపై పోసి ఆశీర్వదిస్తారు. భోగి పండుగ సందర్భంగా మీ బంధువులు, స్నేహితులకు ప్రత్యేకంగా శుభాకాంక్షలు చెప్పుకుంటారు తెలుగు రాష్ట్రాల్లో సంక్రాంతి పండుగ ఎంతో ప్రత్యేకం జరుపుకుంటారు. సంక్రాంతి సంబరాలతో తెలుగులో ప్రత్యేక శోభను సంతరించుకుంటాయి. రంగవల్లులు, గొబ్బెమ్మలు, దూడూ బసవన్నలు, హరిదాసుల కీర్తనలు, ఘుమఘుమలాడే పిండి వంటలో సంక్రాంతి సంబరాలను తెలుగువారు ఎంతో ప్రత్యేకంగా జరుపుకోనున్నారు.సంక్రాంతి పండుగ వారిని రోజుల ముందు నుండి తమ వీధులను మహిళలు రంగవల్లులతో నింపుతున్నారు పలు ప్రాంతాల్లో ముగ్గుల పోటీలు నిర్వహించి తమ ఆనందాన్ని పట్టుకున్నారు కొత్త బట్టలు ధరించి భోగి పండ్లు పోసుకుంటారు. బంధువులతో ఇండ్లు కలకలలాడుతున్నాయి. కుటుంబ సభ్యులలో ఆనందం వెల్లువిరియనున్నది

## శ్రీపాదరావు విగ్రహం వద్ద పార్కింగ్ ఫీజు వసూలు నిలిపివేయాలి

### -కాళేశ్వరం తొలి గ్రామసభలో తీర్మాణించిన వైనం

**మహదేవపూర్, జనవరి 13, ప్రభాతవార్త**



మండలంలోని కాళేశ్వరం గ్రామ పంచాయతీ తొలి గ్రామసభలో శ్రీపాదరావు విగ్రహం వద్ద పార్కింగ్ ఫీజుల వసూలు నిలిపివేయాలని తీర్మాణం చేసినట్లు వెల్లడించారు. ప్రముఖ పుణ్యక్షేత్రమైన కాళేశ్వరంలో పర్యాటకులు, భక్తుల వాహనాల పార్కింగ్ ఫీజు వసూళ్లపై నెలకొన్న వివాదానికి సంబంధించి ఇటీవల జరిగిన గ్రామసభలో కీలక నిర్ణయం తీసుకున్నారు. ఈనెల 9న నిర్వహించిన గ్రామసభలో స్థానిక ప్రజలు పార్కింగ్ వసూళ్ల తీరుపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ప్రస్తుతం శ్రీపాదరావు విగ్రహం వద్ద పార్కింగ్ ఫీజు వసూలు కేంద్రం ఉండడం వల్ల గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గ్రామంలోని స్థానికుల ఇంటికి వచ్చే బంధువులను కూడా ఆపి, ఆధార్ కార్డులు చూపించాలని లేదా ఫోన్ చేసి మాట్లాడిపించాలని సిబ్బంది వేధిస్తున్నారని గ్రామస్థులు సభ దృష్టికి తీసుకువచ్చారు. ఇలా చేయడం వల్ల ఇంటికి వచ్చే అతిథుల మనోభావాలు దెబ్బతింటున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. శ్రీపాదరావు విగ్రహం ప్రధాన కూడలి వద్ద వాహనాలను ఆపి ఫీజు వసూలు చేయడం వల్ల తీవ్ర ట్రాఫిక్ అంతరాయం కలుగుతోందని ప్రజలు ఫిర్యాదు చేశారు. దీనివల్ల నిత్యం రాకపోకలకు ఇబ్బందిగా మారుతోందని పేర్కొన్నారు. గ్రామసభలో చర్చించిన అనంతరం ప్రజలందరూ ఏకగ్రీవంగా ఒక తీర్మాణాన్ని ఆమోదించినట్లు తెలిపారు. ప్రస్తుతం శ్రీపాదరావు విగ్రహం వద్ద నిర్వహిస్తున్న వసూలు కేంద్రాన్ని తక్షణమే తొలగించాలని, వాహనాలను గోదావరి తీరం వద్ద గ్రామ పంచాయతీ కేటాయించిన నిర్దేశిత పార్కింగ్ స్థలంలోను నిలపాలని, పార్కింగ్ ఫీజు వసూలు కూడా కేవలం ఆ పార్కింగ్ ప్రదేశంలోనే చేపట్టాలని, రోడ్లపై వాహనాలు నిలపడం వల్ల కలిగే ట్రాఫిక్ ఇబ్బందులను నివారించేందుకు కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఈమేరకు గ్రామసభ నిర్ణయాన్ని అమలు చేయాలని కోరుతూ సంబంధిత అధికారులకు నోటీసు ద్వారా తెలియజేశారు. గ్రామస్థుల సౌకర్యాన్ని, వచ్చే భక్తుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ఈ మార్పులు తక్షణమే అమలు చేయాలని గ్రామసభ డిమాండ్ చేసింది.

# పోలీసుల ఉక్కుపాదం

**లిక్విడ్ గంజాయిని పట్టుకున్న**
**వన్ టౌన్ పోలీసులు**
**గజాయి రవాణాను అడ్డుకునేందుకు**
**జిల్లా ఎస్పీ ప్రత్యేక నిఘా**
**వివరాలు వెల్లడించిన**
**డి.ఎస్.పి రెహమాన్**



**కొత్తగూడెం క్రైమ్, జనవరి 13 ప్రభాతవార్త:**

గుట్టు చప్పుడు కాకుండా నిషేధిత గజాయి సరిహద్దులు దాటి పోకుండా ఉండేందుకు జిల్లా ఎస్పి రోహిత్ రాజు నేతృత్వంలో గట్టి నిఘాను ఏర్పాటు చేశారు. ఎవరికి అనుమానం రాకుండా కొత్త కొత్త మార్గాలను వెతుక్కుంటూ అక్రమార్కులు గంజాయిని రవాణా చేయాలని చూసినా కానీ పోలీసులు వెంటనే పసిగట్టి ఉక్కు పాదం మోపుతున్నారు. భద్రాద్రి జిల్లా బోర్డర్ దాటి ఇతర జిల్లాలోకి ప్రవేశించకుండానే పోలీసులు తగిన చర్యలు తీసుకుంటున్నారు ఇన్ని రోజులు ఎందు గంజాయి మాత్రమే సరఫరా చేసిన అక్రమార్కులు తాజాగా ఆసిస్ ఆయిల్ అనగా లిక్విడ్ గంజాయి రూపంలో తరలించేందుకు చేసిన ప్రయత్నాన్ని జిల్లా పోలీసులు పసిగట్టి పట్టుకున్నారు. విశ్వసనీయ సమాచారం రావడంతో ఎక్కడికక్కడ వాహనాలు తనిఖీచేస్తూ బార్డర్ దాటిపోకుండా ఉండేలా చర్యలు తీసుకుంటున్నారు.

**లిక్విడ్ గంజాయిని పట్టుకున్న వన్ టౌన్ పోలీసులు**

ఎవరికి అనుమానం రాకుండా తరలిస్తున్న లిక్విడ్ గజ్జాయిని కొత్తగూడెం వన్ టౌన్ పోలీసులు పట్టుకున్నారు. ఈ సందర్భంగా కొత్తగూడెం డిఎస్పి అబ్దుల్ రెహామాన్ వివరాలను వెల్లడించారు. మంగళవారం మధ్యాహ్నం 12:30 గంటల సమయంలో వన్ టౌన్ ఇంచార్జి సిఐ శివప్రసాద్ కి విశ్వసనీయ సమాచారం రావడంతో సిబ్బందితో కలిసి పోస్ట్ ఆఫీస్ సెంటర్లో వాహనాలు తనిఖీ నిర్వహించారు. ఇద్దరు వ్యక్తులు అనుమానాస్పదంగా టీవీఎస్ జూపిటర్ స్కూటీ పై వస్తుండగా వారిని తనిఖీ చేశారు. వారి వద్ద నిషేధిత గంజాయి నుండి తయారుచేసిన హాషిష్ ఆయిల్ (గంజాయి ఆయిల్) 3 కేజీలు దాని విలువ సుమారు 15 లక్షలు ఉంటుంది. ఆ ఆయిల్ తో పాటు తరలిస్తున్న చతిస్గడ్ రాష్ట్రం బస్తర్ జిల్లా జగదల్పూర్ కు చెందిన తింతి బేల, ఒడిస్సా రాష్ట్రం మల్కాన్గిరి జిల్లా లిమతం గ్రామానికి చెందిన ఇంతంగి మీనారావు లను అరెస్టు చేశారు. వారి వద్ద నుండి హాషిష్ ఆయిల్ తో పాటు ఒక స్కూటీ, రెండు సెల్ ఫోన్ లను స్వాధీనం చేసుకొని సీజ్ చేయడం జరిగిందని, ఎన్ డి పి ఎస్ యాక్ట్ ప్రకారం ఎఫ్ ఐ ఆర్ నమోదు చేసి ముద్దాయిలను అరెస్టు చేసినట్లు వెల్లడించారు. ఈ సమావేశంలో ఎస్పై రాకేష్, ఏఎస్సైలు , సిబ్బంది ఉన్నారు. లిక్విడ్ గంజాయిని పట్టుకున్నందుకు డిఎస్పి తో పాటు సిఐ శివ ప్రసాద్, టాస్క్ ఫోర్స్ సీఐ రమాకాంత్, ఎస్ఐలు ప్రవీణ్, రామావరు, సిబ్బందిని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ప్రత్యేకంగా అభినందించారు




## విద్యుత్ షాక్ కు గురై వ్యక్తికి గాయాలు

**దుమ్ముగూడెం . ప్రభాతవార్త**



మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామపంచాయతీ లో మల్టీపర్పస్ వర్కర్ గా పనిచేస్తున్న కాక వెంకటేష్ అనే వ్యక్తి మంగళవారం విద్యుత్ షాక్ కు గురై గాయాల పాలయ్యాడు క్షతగాత్రుడు కరెంటు స్తంభం పైకి ఎక్కి మరమ్మతులు చేస్తుండగా విద్యుత్ షాక్ కు గురయ్యాడు దీంతో స్తంభం పై నుండి కింద పడిపోవడంతో అతనికి గాయాలయ్యాయి క్షతగాత్రున్ని వైద్య చికిత్సల నిమిత్తం భద్రాచలం తరలించారు

## తలారి రాములు కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే

**ఆర్థిక సహాయం చేసి అండగా ఉంటానని ఎమ్మెల్యే హామీ**

**కామేపల్లి, జనవరి 13 ప్రభాతవార్త:**



కామేపల్లి మండలం కొత్త లింగాల క్రాస్ రోడ్డుకు చెందిన తలారి రాములు కుటుం బ సభ్యులను ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య మంగళవారం పరామర్శించారు. ఇటీవల రాములు అనారోగ్యంతో బాధప డుతూ చికిత్స పొందుతూ మృతి చెంద దంతో వారి కుటుంబ సభ్యులను పరామ ర్శించారు. రాములు చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. రాములు మృతి తీరనిలోటు అని పేర్కొన్నారు. రూ. 10వేలు ఆర్థిక సహాయంగా అందజేశారు. అండగా ఉంటామని అభయం ఇచ్చారు.. ఈ కార్యక్రమంలో ఇల్లందు మార్కెట్ కమి టి చైర్మెన్ బానోత్ రాంబాబు, కామేపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గింజల నర్సి రెడ్డి, కొత్త లింగాల గ్రామ సర్పంచ్ ఇ ట్టా శ్రీనివాసరావు, జిల్లా నాయకులు తోట కూరి శివయ్య, ఆత్మ కమిటీ డైరెక్టర్ దమ్మాలపాటి సత్యనారయణ, జిల్లా కాంగ్రెస్ నాయకులు పుచ్చకాయల వీరభ ద్రం, గుజ్జర్లపూడి రాంబాబు, నల్లమోతు లక్ష్ మ్మయ్య, షేక్ ఫత్తే మహమ్మద్, యడలప ల్లి శేషగిరి రావు, కమటం వెంకటేశ్వర్లు, యుగేందర్ రెడ్డి, తోటకూరి శ్రీనివాసరా వు, కొన కంచి రమేష్, బొందల వెంకటే శ్వర్లు, గుగులోత్ చింటూ తదితరులు పాల్గొన్నారు.

# కామేపల్లిలో కోలాహాలంగా ముగ్గుల పోటీలు

**రంగవల్లుల పోటీల్లో భారీగా**
**పాల్గొన్న మహిళలు**
**విజేతలకు బహుమతులు ప్రధానం**
**మహిళలు అన్ని రంగాల్లో రాణించి**
**ముందుకు సాగాలి**
**డివిజనల్ మేనేజర్ చల్లా రాములు**



**కామేపల్లి, జనవరి 13 ప్రభాతవార్త:**

సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని మండల కేంద్రమైన కామేపల్లి లో ఎస్ బి ఐ లైఫ్ ఇన్సూ రెన్స్ ఆధ్వర్యంలో అజ్మీర కృష్ణ, మంజుల, ధరావత్ మోహన్ ల సార థ్యంలో మహిళలకు ముగ్గుల పోటీలను కోలాహాలంగా పండుగ వాతావరణం లో మంగళవారం నిర్వహించారు. రంగవల్లుల పోటీల్లో మహిళలు భారీగా పాల్గొని రం గురంగులతో రంగవల్లులను వేసిప్రతిభను చాటి చెప్పారు. అనంతరం పోటీల్లో విజేతలుగా నిలిచిన కామేపల్లి, ఆర్కే పురం పంచాయతీల పరిధిలోని మహిళలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను ఎస్ బి ఐ లైఫ్ ఇన్సూ రెన్స్ డివిజనల్ మేనేజర్ చల్ల రాములు, ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఏ. శైల, ఏవో భూక్య తారా దేవి, ఏపివో అద్దంకి శ్రీరాణి, ఏఈఓ పి. వేదిత, సర్పంచ్ లు అజ్మీర బుల్లి హరినాయక్, అజ్మీర ద్వాలి చిన్న నాయక్, ఉప సర్పంచ్ అజ్మీర నాగమణి, ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర మహిళ అధ్య క్షురాలు అజ్మీర సుశీల భాయ్ ప్రధానం చేశారు. అదేవిధంగా పాల్గొన్న ప్రతి మహి ళకు కన్సోలేషన్ బహుమతులను కూడా అజ్మీర కృష్ణ మంజుల, ధరావత్ మోహ న్ లు అందజేశారు. నూతనంగా గెలు పొందిన సర్పంచ్, ఉప సర్పంచ్ లను ఈ సందర్భంగా నిర్వాహకులు శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. మహిళలు అన్ని రంగాల్లో రాణించి ప్రగతి పథంలో పయ నించాలని కోరారు. ఆత్మవిశ్వాసంతో ముం దుకు సాగాలని కోరారు. పోటీతత్వం పెం పొందించుకోవడం కోవడంతో అన్ని రంగా ల్లో రాణించవచ్చునన్నారు. ఈ కార్యక్రమం లో మాజీ సర్పంచులు అజ్మీర హరినాయ క్, అజ్మీర రామదాసు నాయక్, సీనియర్ జర్నలిస్ట్ కోటగిరి రాము, పెరుగు సైదులు, ధరావత్ సురేష్, మోసం యుగంధర్, బిజెపి రాష్ట్ర నాయకులు భూక్య శ్రీను నాయక్, భాగం రంగారావు, యువజన కాంగ్రెస్ మండల నాయకులు అజ్మీర శివ, గండు సాగర్, బిఆర్ఎస్ నాయకులు అ జ్మీర రాజు నాయక్ తదితరులు పాల్గొన్నా రు.

# 18న ఖమ్మంలో.. వందేళ్ళ సిపిఐ చరిత్రాత్మక సభ.. దొండపాటి

**కొణిజర్ల జనవరి 13 ప్రభాత వార్త:**



భూమికోసం భుక్తి కోసం సమ సమాజ స్థాపన కోసం సుదీర్ఘ పోరాటాల ద్వారా ప్రజలకు ఫలాలు అందించిన సిపిఐ ఈనెల 18వ తారీకు ఖమ్మంలో వందేళ్ళ సిపిఐ చారిత్రక సభ జరుగుతుందని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దొండపాటి రమేష్ పేర్కొన్నారు మంగళవారం ఉప్పల చిలక గ్రామంలో జరిగిన సిపిఐ సమావేశంలో ఆయన పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో నిరుద్యోగం ఉపాధి అవకాశాలు కూలిపోయి పేద ప్రజలు తీవ్రమైన సంక్షోభంలో ఉన్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు విద్యా వైద్యం మౌలిక సదుపాయాల కల్పనలో ప్రభుత్వాలు విఫలమయ్యాయి వారు ఆరోపించారు ప్రచారాలే ప్రాణాపాయమని భావించి పరిపాలన సాగించడం దురదృష్టకరమని వారు ఆవేదన వ్యక్తం చేశారు రైతులు గిరిజనలు మహిళ లు విద్యార్థులు యువతి యువకు లు కార్మికులు పెద్ద ఎత్తున కదిలి జనవరి 18న ఖమ్మం లో జరిగే సిపిఐ సభకు కదిలి రావాలని వారు పిలుపునిచ్చారు ఈ సమావేశంలో సిపిఐ నాయకులు బాణావతి భరత్ తోటపల్లి సీ తా రా మ య్య, గుగులోతు రమేష్, బుఖ్యా, సక్రు , భద్ర నాగుల్ మీరా, తదితరులు పాల్గొన్నారు

## ప్రజలకు మెరుగైన వైద్య సేవలకు కృషిసర్పంచ్ అజ్మీర ఉమా నరేష్

**కారేపల్లి జనవరి 13 ప్రభాతవార్త**




పంచాయతీ లో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు సమకూరేలా కృషి చేయనున్నట్లు మాదారం గ్రామ సర్పంచ్ అజ్మీర్ ఉమా నరేష్ అన్నారు మండల పరిధిలోగల మాదారం గ్రామ పంచాయతీ ప్రభుత్వ వైద్యశాలలో మంగళవారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలోసర్పంచ్ ఉమా నరేష్ మాట్లాడుతూ మాదారం గోవిందతండ గ్రామ ప్రజలకు వైద్య సేవలు అందించడంలో ఎక్కడ రాజీ పడేది లేదని అన్నారు. అవసరమైతే వైద్య సేవలు అందించేందుకు వైద్య పరికరాలు అందించడం జరుగుతుందన్నారు. అదేవిధంగా ప్రతినెల గర్భిణీలకు అందించే పౌషకాహారం టీకాలు దసలవారీగా అందజేసి వారి యొక్క ఆరోగ్య పరిస్థితి క్షుణ్ణంగా పరీక్షి ంచాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో హాస్పిటల్ సిబ్బంది కళావతి కుమారి వెంకట్ లక్ష్మి గ్రామ పెద్దలు పాపినేని సత్యనారాయణ మంచిది పెద్ద సైదులు మాదారం కాంగ్రెస్ నేత కోటేష్ తన్నీరు వీరయ్య అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.




# వాసవి క్లబ్ భద్రాచలం ఆధ్వర్యంలో ఘనంగా ముగ్గుల పోటీలు

**- ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా గవర్నర్ చారుగుళ్ల**

భద్రాచలం కల్చరల్,ప్రభాతవార్త:

వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ క్యాలెండర్ ఆఫ్ ఈవెంట్స్ లో భాగంగా మంగళవారం భద్రాచలం పట్టణం తాతగుడి సెంటర్ ఆంజనేయస్వామి ఆలయం వద్ద వాసవి క్లబ్ భద్రాచలం అధ్యక్ష ప్రధాన కార్యదర్శి కోశాధికారి వనమా కిరణ్ కుమార్, పెనుగొండ సంతోష్ కుమార్, నాళ్ల సాయి చంద్ ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ సందర్భంగా ముగ్గుల పోటీలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డిస్ట్రిక్ట్ వి 106 ఏ గవర్నర్ వాసవియన్ ప్రోగ్రెసివ్ గోల్డెన్ స్టార్ చారుగుళ్ల శ్రీనివాస్, విశిష్ట అతిథులుగా క్యాబినెట్ సెక్రటరీ అడ్మిన్ చింతల వినోద్ కుమార్, క్యాబినెట్ సెక్రటరీ సర్వీస్ రేపాక ధనుంజయ రాజ మనోహర్, క్యాబినెట్ ట్రెజరర్ ఉడతా నగేష్ కుమార్, రీజియన్ చైర్ పర్సన్ బండారు కృష్ణయ్య, జోన్ చైర్మన్ భూమా వెంకట చంద్రశేఖర్ విచ్చేశారు. ఈ సందర్భంగా గవర్నర్ శ్రీనివాస్ మాట్లాడుతూ.. క్యాలెండర్ ఆఫ్ ఈవెంట్స్ లో భాగంగా ముగ్గుల పోటీ కార్యక్రమం నిర్వహించిన క్లబ్ బాద్యులను ప్రశంసించారు, ఇదే విధంగా సేవా కార్యక్రమాలు చేస్తూ జిల్లాలో మరియు అంతర్జాతీయ స్థాయిలో భద్రాచలం వాసవి క్లబ్ ముందుండేలా సేవా కార్యక్రమాలు చేయాలని, సంక్రాంతికి పండుగకు ముగ్గులకు గల సంబంధాన్ని సంప్రదాయాలను క్లుప్తంగా వివరించారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం పట్టణ మహిళలు మరియు చిన్నారులు ఎంతో ఆనందంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి న్యాయ నిర్ణేతలుగా రేపాక రూపవతి, యమ్ పద్మ మరియు



గ్రీన్ భద్రాద్రి అధ్యక్షురాలు చిట్టే లలిత వ్యవహరించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన అతిథులు మరియు న్యాయం నిర్ణేతలను వనమా కిరణ్ దివ్య జ్యోతి దంపతులు సత్కరించారు ప్రథమ బహుమతి మిక్సర్ గ్రైండర్, ద్వితీయ బహుమతి ఇండక్షన్ స్టవ్, మూడవ బహుమతి వాటర్ కెటెల్, మరియు ఆరు కన్సోలేషన్ ప్రైజులు హాట్ బాక్సులు మరియు పాల్గొన్న ప్రతి ఒక్క మహిళకు ప్రోత్సాహక బహుమతులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు జ్ఞు. రీదిబినీ. చారుగుండ్ల రామకృష్ణ, జ్ఞు రీదిబినీ. పచ్చిపులుసు వెంకట సుబ్బారావు, జ్ఞు. సముద్రాల అనిల్ కుమార్, వాసవి వనిత క్లబ్ అధ్యక్షురాలు కటకం అలేఖ్య మరియు ఆర్యవైశ్య సంఘం నాయకులు రేపాక శ్రీహరి, తూనుగుంట్ల లీలా కృష్ణమూర్తి, గోండేల పద్మ, చిరునోముల పుష్పావతి, కోటగిరి సుజాత, వనమా రామారావు, రమాదేవి రేపాక శ్లోక తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగులకు, వృద్ధులకు, అనాధలకు అన్నదానం

భద్రాచలం టౌన్,ప్రభాతవార్త:



పరివర్తన యశోద ఫౌండేషన్ సేవా సమితి ఆధ్వర్యంలో మంగళవారం తాటికొండ అప్పారావు పుట్టినరోజు సందర్భంగా కేక్ కటింగ్ చేసి, అనంతరం దివ్యాంగులకు, వృద్ధులకు, అనాధలకు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పరివర్తన యశోద ఫౌండేషన్‌కి సహకరించిన తాటికొండ అప్పారావుకి కృతజ్ఞతలు, జన్మదిన శుభకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమానికి దాతల్ని తీసుకువచ్చిన ఇస్లావత్ రమ్యకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పరివర్తన యశోద ఫౌండేషన్ సేవా సమితి అధ్యక్షులు కొమ్మ గిరి వెంకటేశ్వర్లు, కమిటీ సభ్యులు కిష్టా శ్రీనివాస వాల్మీకి, భూక్య కిషన్, అనిల్ వినోద్, భూక్య శిల్ప, భూక్య రమేష్, ఇస్లావత్ ప్రశాంత్, కొమ్మ గిరి నిహాల్, అప్పారావు, రాణి, తదితరులు పాల్గొన్నారు.

# కొత్తపల్లి ఇంట సంక్రాంతి సంబరాలు

**- ఘనంగా ముగ్గుల పాటీలు**

**- విజేతలకు బహుమతులు అందజేత..**

చర్ల,జనవరి 13,( ప్రభాతవార్త ):



సంక్రాంతి పండుగను పురస్కరించుకొని మాజీ రైతు క్లబ్ చైర్మన్ కొత్తపల్లి ఆంజనేయులు స్వగృహంలో మహిళలకు ముగ్గుల పోటీలు



నిర్వహించారు. ఈ ముగ్గుల పోటీలలో అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు. పోటీలలో పాల్గొన్న మహిళలకు అందరికీ చీరలను పంపిణీ చేసారు. మొదటి విజేతకు 5వేల రూపాయల విలువైన చీర ద్వితీయ బహుమతి 3వేల రూపాయల చీర తృతీయ బహుమతి 2వేల రూపాయల విలువైన చీరలను అందజేసారు. ఈ బహుమతి కార్యక్రమానికి విచ్చేసిన పలువురు మాట్లాడుతూ తెలుగు తనాన్ని ఉట్టిపడేలా సంక్రాంతి ముగ్గుల పోటీలు ఆద్యాంతం ఆసక్తికరంగా సాగాయని మహిళలు వేసిన రంగురంగుల ముగ్గులు ఆహుతులను అలరించాయని అన్నారు. ఇటువంటి పోటీలు మరిన్ని జరగాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు కొత్తపల్లి కుటుంబ సభ్యులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రోడ్డు భద్రతపై పోలీసుల ఆధ్వర్యంలో అవగాహన

**దుమ్ముగూడెం ప్రభాతవార్త:** దుమ్ముగూడెం పోలీసుల ఆధ్వర్యంలో రోడ్డు భద్రతపై ప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు దుమ్ముగూడెం సిఐ వెంకటప్పయ్య ఆధ్వర్యంలో దుమ్ముగూడెం గ్రామంలోని స్థానిక ప్రజా ప్రతినిధులు ప్రజలతో మంగళవారం ఒక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు "అరైవ్ అలైవ్ క్యాంపెయిన్ 2026" కార్యక్రమంలో భాగంగా దుమ్ముగూడెం ఎస్సై కిన్నెర రాజశేఖర్ ప్రజలతో మాట్లాడుతూ ట్రాఫిక్ నియమాలు హెల్మెట్ సీట్ బెల్ట్ వేగ నియంత్రణ తదితర అంశాలు ప్రజలు పాటించాలని వాటిపై అవగాహన కల్పించారు ఈ సందర్భంగా అందరితో రోడ్డు భద్రతపై సామూహిక ప్రతిజ్ఞను చేయించారు ఈ కార్యక్రమంలో



దుమ్ముగూడెం గ్రామపంచాయతీ సర్పంచ్ చిన్నక్క ఉపసర్పంచ్ సతీష్ పలువురు వార్డు సభ్యులు దుమ్ముగూడెం గ్రామస్తులు వాహనదారులు పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పాముకాటు, కుక్కకాటు మందులు ఎప్పుడూ అందుబాటులో ఉంచాలి..

**- పర్ణశాల దుమ్ముగూడెం పిహెచ్‌సిలను తనిఖీ చేసిన డిఎం అండ్ హెచ్‌ఓ తుకారాం రాథోడ్**

**దుమ్ముగూడెం ప్రభాతవార్త:** పాము కాటు కుక్కకాటులకు మందులను



ఎల్లప్పుడూ పి హెచ్ సి లో అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డిఎం అండ్ హెచ్ ఓ తుకారాం రాథోడ్ వైద్య సిబ్బందికి తెలిపారు దుమ్ముగూడెం మండలంలోని పర్ణశాల దుమ్ముగూడెం పి హెచ్ సి లను మంగళవారం ఆయన సందర్శించి తనిఖీలు నిర్వహించారు ఈ సందర్భంగా పి హెచ్ సి లో ఉన్న రికార్డులను తనిఖీచేశారు వ్యాధి నిరోధక టీకాలు భద్రపరిచే గది ప్రసూతి ల్యాబ్ మందులు నిల్వ ఉంచే గదులను ఆయన క్షుణ్ణంగా పరిశీలించి వివరాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు పి హెచ్ సి లో వైద్యం పొందుతున్న రోగులను పరిశీలించారు గర్భిణీలకు సంబంధించిన కాన్పు తేదీలు తెలిపే ఈడిడి పట్టికలను పరిశీలించారు ఆసుపత్రి పరిసరాలు పరిశుభ్రత పై ఆయన సంతృప్తిని వ్యక్తం చేశారు వైద్య ఆరోగ్య సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండాలని తగు సూచనలు సలహాలను అందించారు ఈ కార్యక్రమంలో పర్ణశాల వైద్యాధికారి డాక్టర్ రేణుక రెడ్డి దుమ్ముగూడెం వైద్యాధికారి డాక్టర్ రుక్మాకర్ రెడ్డి హోమియో వైద్యుడు రాజేష్ పలువురు వైద్య ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ప్రతి ఒక్కరూ విద్యావంతులు కావాలి

దుమ్ముగూడెం .ప్రభాతవార్త :

దుమ్ముగూడెం మండలంలోని దబ్బనూతల గ్రామంలో యూత్ ఐకాన్ ఆధ్వర్యంలో విద్య చైతన్య సదస్సు మంగళవారం జరిగింది సోంది నరసింహారావు అధ్యక్షతన జరిగిన విద్యా చైతన్య సదస్సులో పాల్వంచకు



చెందిన డాక్టర్ శ్యామల సోమరాజు దొర ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులు ప్రతి ఒక్కరూ ఉన్నత విద్యను అభ్యసించి ఉన్నత స్థానానికి అధిరోహించాలని విద్య యొక్క ప్రాముఖ్యతను ఆయన వివరించారు విద్యార్థులు సృజనాత్మకత విద్యా ప్రామాణాలు పెంపొందించేలా విద్యను అభ్యసించాలన్నారు విద్యార్థులు చెడు వ్యసనాలకు బానిస కాకుండా వాటికి దూరంగా ఉండాలని సూచించారు జీవితంలో ఒక లక్ష్యాన్ని పెట్టుకుని ముందుకు సాగాలన్నారు ఈ కార్యక్రమంలో కుర్సం నరసింహారావు సోందే రమేష్ వర్మా ముద్రరాజు తెల్లం రామకృష్ణ బ్యూటిఫుల్ లైఫ్ అసోసియేషన్ వ్యవస్థాపకుడు శ్యామల రవివర్మ పాఠశాల హెచ్ఎం సౌందర్య పలువురు గ్రామస్తులు గ్రామ పంచాయతీ కార్యదర్శి విద్యార్థులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# మారాయిగూడెం జాతరకు భక్తులు తరలిరండి

**- జాతర వాల్ పోస్టర్లను ఆవిష్కరించిన ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు**

**దుమ్ముగూడెం ప్రభాతవార్త:** దుమ్ముగూడెం మండలం మారాయి గూడెం



గ్రామంలో జరిగే సమ్మక్క సారలమ్మ జాతరలకు భక్తులు తరలిరావాలని భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు పిలుపు నిచ్చారు వ ం ం గ ళ వా ం ం మారాయిగూడెం గ్రామంలో సమ్మక్క సారలమ్మ జాతర వాల్ పోస్టర్లను ఆయన ఆవిష్కరించారు గిరిజన ఇలవేల్పులైన దేవతలు సమ్మక్క సారలమ్మల జాతర ఫిబ్రవరి మూడవ తేదీ నుండి 7వ తేదీ వరకు మారాయిగూడెం గ్రామంలో జరగనుంది ఈ సందర్భంగా వాల్పోస్టర్లను కరపత్రాలను ఆయన ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ డివిజన్ నాయకుడు రావులపల్లి రాంప్రసాద్ దేవర బాలలు సోడి శాంతమ్మ మడకం అచ్చమ్మ జాతర కమిటీ సభ్యులు పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు బిఆర్ఎస్ పార్టీ నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# మణుగూరు తోగ్గూడెం మినీ మేడారం జాతరకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలి

**- భక్తులకు అసౌకర్యం లేకుండా అన్ని శాఖల సమన్వయం పని చేయాలి**

**- మణుగూరులో మినీ మేడారం జాతరపై సమీక్షలో ఎమ్మెల్యే పాయం**



**మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 13:**

మణుగూరు మండలం తోగ్గుగూడెం గ్రామంలో ఈ నెల 28, 29, 30,31 తేదీల్లో జరగనున్న మినీ మేడార్మ్ జాతరను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన మంగళవారం మణుగూరు ప్రజాభవన్ లో జాతర ఏర్పాట్లపై సమీక్షా సమావేశం నిర్వహించారు, అన్ని ప్రభుత్వ శాఖలకు స్పష్టమైన దిశానిర్దేశం చేశారు. భక్తులే ముఖ్యము ఎలాంటి లోపాలు ఉండకూడదని అన్నారు. పెద్ద సంఖ్యలో తరలివచ్చే భక్తులకు నీరు, విద్యుత్, వైద్య సేవలు, పారిశుధ్యం, భద్రత వంటి అంశాల్లో ఎలాంటి అసౌకర్యం కలగకూడదన్నారు. ఇది ప్రజల పండగ అని, ప్రతి అధికారి అంకితభావంతో పని చేసి ఈ జాతరను మర్చిపోలేని రీతిలో నిర్వహించాలని సూచించారు. సింగరేణి, మున్సిపాలిటీ జాతర ప్రాంగణంలో ఉన్న గుంతలు పూడ్చి, గ్రావెల్ వేసి రోడ్లను చదును చేయాలన్నారు. తాగునీటి ట్యాంకర్లు, చేతి పంపులు, తాత్కాలిక మంచినీటి కేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు. వీధి దీపాలు, హైమాస్ట్ లైట్లు ఏర్పాటు చేసి పూర్తి లైటింగ్ కల్పించాలన్నారు. విద్యుత్ శాఖ అటవీ ప్రాంతంలో కూడా నిరంతర విద్యుత్ సరఫరా కల్పించాలన్నారు. రాత్రి వేళల్లో భక్తులు బస చేసే ప్రాంతాల్లో చీకటి లేకుండా లైట్లు ఏర్పాటు చేయాలన్నారు. పోలీస్ శాఖ ట్రాఫిక్ జామ్ కాకుండా ప్రత్యేక రూట్ మ్యాప్ సిద్ధం చేయాలన్నారు. శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా పటిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. మహిళలు, వృద్ధులు, పిల్లలకు ప్రత్యేక భద్రత కల్పించాలిఫారెస్ట్, ఫైర్ డిపార్ట్‌మెంట్ అగ్నిప్రమాదాలు జరగకుండా పూర్తి అప్రమత్తతతో ఉండాలన్నారు. అటవీ నిబంధనల పేరుతో భక్తులను ఇబ్బంది పెట్టకుండా అవసరమైన అనుమతులు సులభంగా ఇవ్వాలన్నారు. హెల్త్ డిపార్ట్‌మెంట్ తాత్కాలిక మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలన్నారు. అంబులెన్స్, ప్రాథమిక వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలన్నారు. పారిశుధ్యం విషయంలో రాజీ పడవద్దని అన్నారు. భక్తుల అవసరాలకు ప్రత్యేక అనుమతులు, సౌకర్యాలు :భక్తుల సౌకర్యార్థం క్రింది వాటికి సంబంధిత శాఖల ద్వారా అనుమతులు ఇవ్వాలని ఎమ్మెల్యే ఆదేశించారు, మంచినీటి స్టాళ్లు, అన్నదాన కేంద్రాలు కోళ్ళ, మేకలు కోసుకునేందుకు ప్రత్యేకంగా గుర్తించిన ప్రదేశాలువ్యాపార స్టాళ్లు, తాత్కాలిక షాపులు ఎగ్జిబిషన్, వినోద కార్యక్రమాలకు ప్రత్యేక జోన్‌లు వాహన పార్కింగ్‌కు విస్తృత స్థలాలుఅన్ని అనుమతులు పద్ధతిగా, భక్తులకు ఇబ్బంది లేకుండా మంజూరు చేయాలని సూచించారు. ఈ సమావేశంలో తోగ్గుగూడెం గ్రామ సర్పంచ్, ఉపసర్పంచ్, అభయ కమిటీ సభ్యులు, ఎంపీడీవో, సింగరేణి, పోలీస్, రెవెన్యూ తదితర అన్ని శాఖలు పాల్గొన్నారు.

# అత్యంత ముఖ్యమైనది పీకే ఓసీ2 డిప్ సైడు బ్లాక్

**- 12న నాలుగు లేబర్ కోడ్లకు వ్యతిరేకంగా తలపెట్టిన సమ్మెను జయప్రదం చేయాలి**

**- సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏ ఐ టీ యూ సీ) అడిషనల్ జనరల్ సెక్రెటరీ మిర్యాల రంగయ్య**



**మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 13 :**

సింగరేణి సంస్థకు మణుగూరు ఏరియా మనుగడకు పీకే ఓసీ డిప్ సైడ్ బ్లాక్ అత్యంత ముఖ్యమైనదని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్(ఏఐటియూ సీ) అడిషనల్ జనరల్ సెక్రటరీ మిర్యాల రంగయ్య అన్నారు. ఆయన మంగళవారం సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా కే సీ హెచ్ పీ లో సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) ఆధ్వర్యంలో నందు నిర్వహించిన ఫిట్ మీటింగ్ పాల్గొని మాట్లాడారు. మణుగూరు రియల్ పీకే ఓసీ డిప్ సైడ్ బ్లాక్ ను కేంద్ర ప్రభుత్వం వేలం పాటలో పెట్టిందని, ఈ వేలా నికి ఆదాని, ఏఎంఆర్, మెగా కృష్ణారెడ్డి తదితర ఏడు సంస్థలు టెండర్లు వేయడానికి సిద్ధపడ్డాయని ఈ తరుణంలో బాధ్యతగల గుర్తింపు కార్మిక సంఘంగా గోదావరిఖని, కొత్తగూడెం కార్పొరేట్ లో ప్రెస్ మీట్లు పెట్టి అన్ని కార్మిక సంఘాలను కలుపుకొని సింగరేణి సంస్థ డైరెక్టర్ ని కలిసి సింగరేణికే మణుగూరు డిప్ సైడ్ బ్లాక్ సింగరేణికి దక్కేలా చూడాలని మేనేజ్మెంట్ పై ఒత్తిడి తెచ్చి ఒప్పించడం జరిగిందని అన్నారు. 1/70 యాక్ట్ ఉండడం వలన ఓసి2 డీప్ సైడ్ బ్లాక్ ని ప్రభుత్వ రంగ సంస్థ మాత్రమే చేపట్టాలని డిమాండ్ చేశామని అన్నారు. ఈ టెండర్లలో రాష్ట్ర ప్రభుత్వ సంస్థ అయిన జెన్కో కూడా టెండర్ వేయడం జరిగిందని ఈ టెండర్ను రాష్ట్ర ప్రభుత్వం విరివింపజేయాలని డిమాండ్ చేశారు. సింగరేణిలో ఏఐటీయూసీ కార్మిక సంఘంల ఒత్తిడికి ప్రైవేటు సంస్థలు టెండర్లు వేయలేదని ఇది ముమ్మాటికి కార్మికుల విజయమని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఎం ఎం డీ ఆర్ చట్టానికి బీఆ ర్ ఎస్ ఎంపీలు బలపరిచి ఓటింగ్ వేయడం వలన ఈ చట్టం ఆమోదం పొందిందని దాని ఫలితంగానే కోయగూడెం ఓసి 3, సత్తుపల్లి ఓసికీ ప్రైవేటు వారు టెండర్లు వేసి దక్కించుకున్నారని అన్నారు. ఈ రెండు బ్లాకులను కూడా సింగరేణికే కేటాయించాలని డిమాండ్ చేశారు. మణుగూరు డిప్సైడ్ బ్లాక్ సింగరేణి కేటాయించకపోతే కార్మిక వర్గం అంతా పోరాటానికి సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. భారతదేశంలో భారత కమ్యూనిస్టు పార్టీ సీ పీ ఐ 100 సంవత్సరాలు పూర్తి చేసుకు కుందని ఈ సందర్భంగా జనవరి 18న ఖమ్మంలో శత జయంతి ఉత్సవాలు జరుగుచున్నాయని ఈ ఉత్సవాలను సింగరేణి కార్మిక వర్గం అంతా పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. దేశ విదేశాల నుండి ప్రతినిధులు హాజరవుతున్నారని కావున అందరూ శతజయంతి ఉత్సవాలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్మికులు పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను 4 కోడ్లుగా మార్చి గత సంవత్సరం నవంబర్ 21 నుండి అమలు జరిపినట్లుగా చట్టం చేసిందని కార్మిక వర్గం అంతా ఈ చట్టానికి వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు దేశంలోని అన్ని కార్మిక సంఘాలు కలిసి ఫిబ్రవరి 12న ఈ నాలుగు లేబర్ కోడ్లకు వ్యతిరేకంగా సమ్మెకు పిలుపునిచ్చాయని అన్నారు ఈ దేశ వ్యాప్త సమ్మెలో సింగరేణి కార్మికులందరూ పాల్గొని విజయవంతం చేయాలని అయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ కార్యదర్శి వై. రాంగోపాల్, వైస్ ప్రెసిడెంట్ మల్లెల రాంనర్సయ్య, అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ మేకల ఈశ్వరరావు, ఆఫీస్ బేరర్స్ ఆవుల నాగరాజు, ఆదర్ల సురేందర్, పిట్ సెక్రటరీలు శనిగరపు కుమారస్వామి, బి రవికుమార్, గుంపెనపల్లి శ్రీనివాసరావు, శివకుమార్, వర్క్ మెన్ ఇన్స్పెక్టర్లు రాజేందర్, డీ వీ రావు, నాగుల సతీష్, వలి, గౌస్ పాషా, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మెల్విన్ జోన్స్ జయంతి

**మణుగూరు, ప్రభాత వార్త, జనవరి 13:**

మణుగూరు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ వ్యవస్థాపన అధ్యక్షుడు మెల్విన్ జోన్స్ 147వ పుట్టినరోజు సందర్భంగా 208 దేశాల్లో 44,500 క్లబ్ లతో 14 లక్షల పైచిలుకు సభ్యులతో సంవత్సరానికి 1000 కోట్ల రూపాయల పైగా విరాళాలకు తో అన్నార్తులకు ఆకలి తీరుస్తూ ఆపదలో ఉన్న వారికి అభయహస్తం అందిస్తూ అప్రతిహతంగా జరుగుతున్న సేవకు కారణభూతుడైన ఆ మహనీయుని తలుచుకుంటూ మెల్విన్ జోన్స్ ఫెలోషిప్ పొందిన ఐదుగురు లయన్ కు సన్మానం నిర్వహించారు.. ఈ కార్యక్రమంలో సన్మాన గ్రహీతలు పి. హరిబాబు , కే. చంద్ర మోహన్, జి. రమేష్ , బి. వెంకటేశ్వరరావు , డి. సమ్మయ్య, వైస్ ప్రెసిడెంట్ వన్ బి సతీష్, జెడ్. సి. ముత్తంశెట్టి నాగేశ్వరరావు, క్లబ్ సెక్రటరీ ఎం శ్రీనివాస్ రావు, ట్రెజర్ ఏ. నాగేశ్వరరావు, లయన్స్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# సిపిఐ శతాబ్ది సభ వాల్ పోస్టర్ల ఆవిష్కరణ

**దుమ్ముగూడెం ప్రభాతవార్త:**




భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ 100 సంవత్సరాల ఉత్సవాల సందర్భంగా ఖమ్మం జిల్లా కేంద్రంలో జనవరి 18న జరిగే భారీ బహిరంగ సభకు వేలాదిగా కదలి రావాలని దుమ్ముగూడెం మండల కేంద్రంలో లక్ష్మీ ్మ నగరం సిపిఐ పార్టీ ఆఫీసులో బహిరంగ సభ పోస్టర్లను ఆ పార్టీ నాయకులు ఆవిష్కరించారు ఈ సందర్భంగా సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రావులపల్లి రవికుమార్ మాట్లాడుతూ దేశంలో నాడు స్వాతంత్రోద్యమం నుండి నేటి వరకు ప్రజల కోసం ఉద్యమించిన ఏకైక పార్టీ సిపిఐ 100 సంవత్సరాలు ఉత్సవాలు జరుపుకోవడం గర్వకారణమని ఖమ్మంలో జరిగే భారీ బహిరంగ సభకు వేలాదిగా ఈ ప్రాంతం నుంచి కదలి రావాలని పిలుపునిచ్చారు దేశంలో తీరిశి పాలనకు వ్యతిరేకంగా పోరాటం చేయాలన్నారు కమ్యూనిస్టులు ఎక్కడున్నారు అనే వారికి ఖమ్మం లో జరిగే భారీ బహిరంగ సభ ద్వారా ఈ పాలకులకు బుద్ధి చెబుతామన్నారు 40 దేశాల నుండి ప్రతినిధులు హాజరవుతున్నారని దేశంలోని అన్ని రాష్ట్రాల నుండి సిపిఐ ప్రతినిధులు వేలాదిగా తరలివస్తున్న ఈ బహిరంగ సభను జయప్రదం చేయాలన్నారు ఎన్నో సంవత్సరాల నుంచి ఏజెన్సీ ప్రాంతంలో ఏజెన్సీ ప్రాంతా అభివృద్ధి కోసం నిరంతరం పోరాటం చేసిన సిపిఐ పార్టీ శతాబ్ది ఉత్సవాలకి జనం కదలటానికి సిద్ధంగా ఉన్నారని 100 సంవత్సరాలు కలిగిన సిపిఐ పార్టీ లో ఉండటం ప్రతి శ్రేణుడు గర్వంగా ఉన్నాడని అన్నారు ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి బొల్లోజు వేణు సహాయ కార్యదర్శి తాటిపూడి రమేష్ సీనియర్ నాయకులు నోములు రామిరెడ్డి నరసాపురం సర్పంచ్ కనకరత్నం తదితరులు పాల్గొన్నారు.

# మన సంస్కృతి ప్రతీకలు రంగవల్లులు

**- పినపాక ఎమ్మెల్యే పాయం**

**మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 13:**



మన సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీకలు రంగవల్లులని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన మంగళవారం మణుగూరు ప్రభుత్వ ఏరియా హాస్పిటల్‌లో నిర్వహించిన ముగ్గుల పోటీ కార్యక్రమంలో పాల్గొని విజేతలకు బహుమతులు అందజేశారు. అనంతరం మాట్లాడుతూ ఆయన మాట్లాడుతూ మహిళల సృజనాత్మకత, కళాత్మకత ముగ్గుల రూపంలో స్పష్టంగా కనిపిస్తుందన్నారు. పండుగల వేళ ఇళ్ల ముందే కాదు, మనసుల్లోనూ ఆనందాన్ని నింపే శక్తి ముగ్గులకు ఉందన్నారు. ఈ కార్యక్రమంలోసూపరిండెంట్ డాక్టర్ సునీల్ కుమార్, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ గౌరీ ప్రసాద్, మండల అధ్యక్షులు పిరినాకి నవీన్, టౌన్ అధ్యక్షులు శివ సైదులు, శివాలయం చైర్మన్ కూచిపూడి బాబు, మైనారిటీ అధ్యక్షులు రహీం పాషా, 14 టైర్ యూనియన్ అధ్యక్షులు ఈశ్వర్ రెడ్డి ,మాజీ సర్పంచ్ దొబ్బల వెంకటప్పయ్య, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పాలమూరు రాజు గారు, సీనియర్ ఐఎన్టీయూసీ రాష్ట్ర నాయకులు సామ శ్రీనివాస్ రెడ్డి, ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## పోలింగ్ కేంద్రాల ముసాయిదా జాబితా విడుదల

**- రాజకీయ పార్టీలతో సమావేశం..**

మధిర జనవరి 13 ప్రభాతవార్త:

మున్సిపల్ ఎన్నికల కు సంబంధించి ముసాయిదా ఓటర్ల జాబితాని విడుదల చేసిన ఎన్నికల కమిషన్ ఇదే క్రమంలో వార్డుల వారి బూతుల ముసాయిదా జాబితాను మంగళవారం వెల్లడించింది. మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు మంగళవారం మధిర మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ అరిగెల సంపత్ కుమార్ అన్నీ రాజకీయ పార్టీల నాయకుల తో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ముసాయిదా ఓటర్ల జాబితాను అందజేయడంతో పాటు గత ఎన్నికల లో ఏర్పాటు చేసిన పోలింగ్ బూతుల స్థానంలో మార్పులపై నివేదికలను అందజేశారు. 4వ వార్డులోని ఇల్లెందులపాడు ఓటర్లు మండల పరిషత్ అప్పర్ ప్రైమరీ స్కూల్ ఒక పోలింగ్ కేంద్రం, 4వ వార్డులోని చెరుకుమల్లి వారి వీధి ఓటర్లు సిపిఎస్ చిన్న స్కూల్ రెండోవ పోలింగ్ కేంద్రంగా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 9వ వార్డు పోలింగ్ కేంద్రం అసిస్టెంట్ లేబర్ ఆఫీసు ఇందిరా మహిళ డెయిరీ ఆఫీసు నందు ఏర్పాటు చేశారు. 10వ వార్డు పోలింగ్ కేంద్రంలు అగ్రికల్చర్ పాలిటెక్నిక్ కళాశాల నందు, 12వ వార్డు పోలింగ్ కేంద్రంలు హరిజనవాడ చిన్న స్కూల్ నందు, 19వ వార్డు పోలింగ్ కేంద్రాలను సెయింట్ ఫ్రాన్సిస్ స్కూల్ వద్దకు మార్చడం జరిగినట్లు రాజకీయ పార్టీల నాయకులకు వెల్లడించారు. మిగతా



వార్డులన్నీ పాత మున్సిపల్ ఎన్నికల్లో జరిగిన పోలింగ్ కేంద్రాలలో పోలింగ్ ప్రక్రియను నిర్వహించడం జరుగుతుందని దీనిని పట్టణ ప్రజలు గమనించాలని కమిషనర్ కోరారు. ఈ సమావేశంలో నాయకులు బెజవాడ రవిబాబు మిర్యాల రమణ గుప్తా పల్లపోతుల వెంకటేశ్వరరావు, మల్లాది హనుమంతరావు, పాపట్ల రమేష్ శివరాజు సుమంత్ పాల్గొన్నారు.



## జనవరి 18న జరిగే సిపిఐ భారీ బహిరంగ సభను జయప్రదం చేయండి

**- సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తోట**

బోనకల్, ప్రభాతవార్త : భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఖమ్మంలో ఏర్పాటుచేసిన భారీ బహిరంగ సభలో ప్రజలందరూ పాల్గొని జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తోట రామాంజనేయులు పిలుపునిచ్చారు.. ప్రచారంలో భాగంగా ఈరోజు బోనకల్ మండల కేంద్రంలో గాంధీ పదం కన్వీనర్ పాసంగుల కోటేశ్వరరావు, సిఐటియు నాయకులు బోయినపల్లి వీరబాబులతో కలిసి ఆయన ఎర్ర బెలూన్ లను గాలిలోకి వదిలారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనవరి 18వ తేదీన ఖమ్మం నగరం మొత్తం ఎర్రమయం కానుంది అన్నారు.. తెలంగాణ రాష్ట్రంలో అన్ని మండలాల నుండి, భారతదేశంలో నలుమూలల నుండి కమ్యూనిస్టు శ్రేణులు ఖమ్మం తరలి వస్తున్నారని ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు.. కనుల విందుగా జరిగే ఈ కార్యక్రమానికి ఖమ్మం ప్రజలందరూ స్వచ్ఛందంగా



పాల్గొని జయప్రదం చేయాలని ఆయన ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. 18వ తేదీన భారీ బహిరంగ సభ అనంతరం 19 నుండి 21 తేదీ వరకు జాతీయ కౌన్సిల్ సమావేశాలు జరగనున్నట్లు ఆయన ఈ సందర్భంగా వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ బోనకల్ మండల కార్యదర్శి యంగల ఆనందరావు మండల కార్యవర్గ సభ్యులు మాతంగి శ్రీనివాసరావు , కాంగ్రెస్ నాయకులు గూడా నరసింహ శాస్త్రి సిపిఎం నాయకులు దరగాని కృష్ణమూర్తి, యువజన నాయకులు యంగల గిరి, బసవయ్య ,వంశీ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ కార్యాలయంలో ఘనంగా గాంధీ జయంతి కార్యక్రమం

**బోనకల్, ప్రభాతవార్త :** మండల కేంద్రంలోనీ గ్రామపంచాయతీ కార్యాలయంలో మంగళవారం మహాత్మా గాంధీ 156వ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. బోనకల్ గ్రామపంచాయతీ కార్యదర్శి కోల రాజేశ్వరి మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ మల్టీపర్పస్ వర్కర్స్ మంద నాగరాజు, షేక్ దస్తగిరి, తోటపల్లి శ్రీను, అంతోటి నాగేశ్వరరావు, అంతోటి రమేష్ తదితరులు గాంధీకి పూలతో



నివాళులర్పించి శ్రద్ధాంజలి ఘటించారు.

## పంచాయతీ పాలకవర్గం చొరవతో విద్యుత్తు దీపాలతో బోనకల్ గ్రామం కళకళ

– ప్రభుత్వం నుండి పంచాయతీకి నిధులు రాకపోయినా సొంత పెట్టుబడితో గ్రామ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిన సర్పంచ్ బానోత్ జ్యోతి, కొండ

**బోనకల్, ప్రభాతవార్త :** బోనకల్ గ్రామం పంచాయతీ పాలకవర్గం తీసుకున్న సత్వర నిర్ణయాలతో రాత్రివేళల్లో విద్యుత్తు దీపాల వెలుగులతో నూతన శోభను సంతరించుకుంది. గ్రామంలోని ప్రధాన రహదారులు, అంతర్గత వీధులు, కాలనీలు, బస్టాండ్ పరిసరాలు, దేవాలయాల వద్ద వీధి దీపాలను ఏర్పాటు చేయడంతో గ్రామం మొత్తం వెలుగులతో కళకళలాడుతోంది. గ్రామంలో చీకటి కారణంగా ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను గుర్తించిన సర్పంచ్‌తో పాటు ఉపసర్పంచ్, వార్డు సభ్యులు సమిష్టిగా చర్యలు చేపట్టి నూతన వీధి దీపాల ఏర్పాటుకు ప్రాధాన్యం ఇచ్చారు. తక్కువ సమయంలోనే పనులు పూర్తి కావడంతో గ్రామస్థులకు ఉపశమనం లభించింది. వీధి దీపాల ఏర్పాటు వల్ల రాత్రివేళల్లో మహిళలు, వృద్ధులు, విద్యార్థులు నిర్భయంగా సంచరించగలుగుతున్నారు. అలాగే ప్రమాదాలు, దొంగతనాలు తగ్గే అవకాశం ఉందని గ్రామస్థులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. గ్రామ






అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్న పంచాయతీ పాలకవర్గం చొరవను ప్రజలు ప్రశంసిస్తున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ బానోతు జ్యోతి కొండ మాట్లాడుతూ... ప్రభుత్వం నుండి సమయానికి నిధులు రాకపోయినా సొంత పెట్టుబడితో గ్రామ అభివృద్ధి కొరకు పలు కార్యక్రమాలు చేపట్టినట్టు తెలిపారు. అందులో భాగంగానే పూర్తిస్థాయిలో గ్రామంలో వీధి దీపాలు వెలిగించినట్లు వారు పేర్కొన్నారు. వీధి దీపాలు వెలిగించడం కొరకు గ్రామపంచాయతీ ఎలక్ట్రిషన్ షేక్ దస్తగిరి అనునిత్యం కష్టపడుతున్నాడని , పంచాయతీ పాలకవర్గం గిరికి అభినందన తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని పాలకవర్గ సభ్యులు హామీ ఇచ్చారు.




## సీనియర్ సిపిఎం నేత కట్ట గాంధీ మృతి

**- వేలాదిగా తరలివచ్చిన జనం**

**- అశ్రునయనాలతో కామ్రేడ్‌కు తుది వీడుకోలు**

మధిర జనవరి 13 ప్రభాతవార్త:



సీనియర్ సిపిఎం పార్టీ జిల్లా నాయకులు, మాజీ కౌన్సిలర్ కట్ట గాంధీ (75) మంగళవారం తెల్లవారు జామున తుదిశ్వాస విడిచారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స పొందుతున్న ఆయన తన స్వగ్రామం పోచవరంలో విశ్రాంతి తీసుకుంటున్నారు. ఈయనకు భార్య ముగ్గురు కుమారులు ఉన్నారు. నాలుగున్నర దశాబ్దాలుగా మధిర నియోజకవర్గ కేంద్రంలో సిపిఎం పార్టీ కి వెన్నుదన్నుగా నిలిచి కార్మిక కర్షక హమాలీ రైతు కూలీ సంఘాల కు గొంతుకగా వ్యవహరించి వారి సమస్యల పరిష్కారంలో తానున్నానంటూ నిలిచిన నాయకుడు గా కట్ట గాంధీకి పేరు ఉంది. మాజీ శాసనసభ్యులు దివంగత కట్ట వెంకట నరసయ్య కు స్వయాన సోదరుడైన ఈయన కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) పార్టీ సిద్ధాంత భావజాలానికి కట్టుబడి తుది వరకు కమ్యూనిస్టు గా నిలిచిన ఈయన మృతి చెందిన వార్త మధిర నియోజకవర్గంలో వామపక్ష కుటుంబాల్లో రాజకీయాలకతీతంగా ప్రజల్లో విషాద ఛాయలను నింపాయి. కల్లూరు మండలం పోచవరం గ్రామానికి వేలాదిగా మధిర ఎర్రుపాలెం బోనకల్ చింతకాని ఖమ్మం వైరా సత్తుపల్లి మండలాల నుండి పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులు కుటుంబ బంధుమిత్రులు రాజకీయాలకతీతంగా కాంగ్రెస్ బిజెపి టిఆర్ఎస్ సిపిఐ పార్టీలకు చెందిన నాయకులు మీడియా ప్రతినిధులు, ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాల నాయకులు, అంగన్వాడి టీచర్లు ఆశా వర్కర్లు ఆయన పార్థివ దేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. సాయంత్రం నిర్వహించిన అంత్యక్రియల కార్యక్రమంలో పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొని చివరిసారి ఆయనకు వీడ్కోలు పలికారు. కమ్యూనిస్టు ఉద్యమ పోరాటానికి పురిటిగడ్డగా నిలిచిన మధిర ప్రాంతంలో ఎందరో 70 ఏళ్ల పైబడిన కమ్యూనిస్టు కురువృద్ధులు నాయకులు ప్రజల జీవితాలతో మమేకమై న వారిలో కట్ట గాంధీ ఒకరుగా ఉన్నారు.

## నేటి నుండి 3 రోజులు మధిరలోనే డిప్యూటీ సీఎం

– భోగి సంక్రాంతి పండగలను ప్రజలతో జరుపుకోనున్న కుటుంబం

**– 16న పట్టణంలో పర్యటన**

మధిర జనవరి 13 ప్రభాతవార్త:



మధిర శాసనసభ్యులు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క బుధవారం నుండి మూడు రోజులపాటు మధిరలో బస చేయనున్నారు. సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని బుధవారం భోగి కార్యక్రమాలకు మధిరకు చేరుకోనున్న ఆయన మధ్యాహ్నం అధికారులతో అనధికారులతో సమావేశం అవుతారు. మధిరలోని ప్రజాభవన్ లోనే కుటుంబంతో పాటు గురువారం ప్రజల మధ్యలో సంక్రాంతి వేడుకలను జరుపు కోనున్నారు. శుక్రవారం స్థానికంగా ఏర్పాటుచేసిన కార్యక్రమాలలో ఆయన పాల్గొన్నారు. అధికారికంగా 16న రూ. 15 కోట్లతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు వంద పడకల ఆసుపత్రి భవన ప్రారంభ కార్యక్రమాలను ఈనెల 19న చేపట్టనున్నట్లు సమాచారం. ఈనెల 18న జిల్లాలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన అనంతరం మేడారంలో నిర్వహించనున్న కేబినెట్ సమావేశం లో డిప్యూటీ సీఎం పాల్గొననున్నారు. 19న రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహతో కలిసి మధిరలో అధికారిక పర్యటనల్లో ఆయన పాల్గొననున్నట్లు సమాచారం.

# రోడ్డు భద్రతా అవగాహన కార్యక్రమాలు

## - కొత్తగూడెం 3 టౌన్ ఇన్స్పెక్టర్ శివ ప్రసాద్



**కొత్తగూడెం క్రైమ్, జనవరి 13 ప్రభాతవార్త:**

రాష్ట్రంలో రోడ్డు ప్రమాదాలను గణనీయంగా తగ్గించి ప్రజల ప్రాణ భద్రతను కాపాడాలనే లక్ష్యంతో తెలంగాణ పోలీస్, రవాణా, ఆరోగ్య శాఖలు సంయుక్తంగా"అరైవ్ అలైవ్ - 2026" పేరిట ఈరోజు నుండి రాష్ట్ర స్థాయి 10 రోజుల రోడ్డు భద్రతా అవగాహన కార్యక్రమాలు ప్రారంభం అయ్యాయి. ఈ కార్యక్రమం తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి పర్యవేక్షణలో నిర్వహించబడుతుంది. ఈ కార్యక్రమంలో భాగంగా కొత్తగూడెం 3 టౌన్ సీఐ కే.శివ ప్రసాద్ రోడ్డు భద్రత దినం సందర్భంగా గ్రామస్థులతో సమావేశం నిర్వహించారు. అంతే కాకుండా కొత్తగూడెం పట్టణంలోని వాహన దారులకు, ఈ రెండు ప్రదేశాల్లో ప్రజలకు ఈ రోడ్డు భద్రత నియమాల గురించి క్లుప్తంగా వివరించారు. హెల్మెట్ వినియోగం, సీటుబెల్ట్ ప్రాధాన్యత, ఫస్ట్ ఎయిడ్ వినియోగం, డిఫెన్సివ్ డ్రైవింగ్ నియమాల గురించి కూలంకుషంగా వివరించారు. అంతే కాకుండా ప్రమాద బాధిత కుటుంబాలతో పరస్పర చర్చలు,అవగాహన కల్పించి, రోడ్డు భద్రత ప్రతిజ్ఞ చేయించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలను తప్పనిసరిగా పాటించాలని, ట్రాఫిక్ నిబంధనలు గౌరవించి తమ ప్రాణ భద్రతతో పాటు ఇతరుల భద్రతకు కూడా సహకరించాలని ప్రజలకు విజ్ఞప్తి.




చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

# కాంపెల్లి సోలార్ ఎనర్జీ నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

**పాల్వంచ టౌన్, జనవరి 13 ప్రభాతవార్త:**




పాల్వంచకు చెందిన బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు, మాజీ కో ఆపరేటివ్ సొసైటీ ఉపాధ్యక్షులు కాంపెల్లి కనకేష్ పటేల్ కు చెందిన కాంపెల్లి సోలార్ ఎనర్జీ నూతన సంవత్సర క్యాలెండర్‌ను బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు,కొత్తగూడెం నియోజకవర్గ ఇన్‌చార్జ్ వనమా వెంకటేశ్వరరావు పాల్గొని క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... థర్మల్ విద్యుత్ వల్ల కాలుష్యం పెరుగుతోందని,విద్యుత్ ఉత్పత్తి ప్రభుత్వంపై భారంగా మారుతోందని తెలిపారు.ప్రతి ఇంటిపై సోలార్ ప్యానెల్‌లు ఏర్పాటు చేసుకుంటే గృహ అవసరాలకు సరిపడా విద్యుత్‌ను స్వయంగా ఉత్పత్తి చేసుకోవచ్చని,తద్వారా ఉచిత విద్యుత్‌తో పాటు కాలుష్య నియంత్రణ సాధ్యమవుతుందని పేర్కొన్నారు.గృహ అవసరాలకు సోలార్ ఏర్పాటు చేసుకునే వారికి ప్రభుత్వం రూ.78 వేల వరకు సబ్సిడీ అందిస్తోందని, బ్యాంకుల ద్వారా రుణ సదుపాయం కూడా కల్పిస్తున్నారని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో సోలార్ ఏర్పాటు చేయుటకు లైసెన్స్ పొందిన కాంపెల్లి కనకేష్ పటేల్‌కు అభినందనలు తెలియజేస్తూ, నాణ్యమైన కంపెనీలకు చెందిన సోలార్ ప్యానెల్‌లను మాత్రమే అమర్చి వినియోగదారులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ మెరుగైన సేవలు అందించాలని సూచించారు.ఈ క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో దిండిగల రాజేందర్,కాపు సీతాలక్ష్మి,మల్లెల రవిచంద్ర,కొట్టి వెంకటేశ్వర్లు,వేల్పుల దామోదర్,లకావత్ గిరిబాబు, మంతపురి రాజు గౌడ్, కోడి అమరేందర్, గోపిరెడ్డి, కాపు కృష్ణ, కాలేరు సింధు తపస్వి, బాదావత్ శాంతి, లావుడ్య సత్యనారాయణ, గోవాడ గుణ చరిత్, తోట లోహిత్ సాయి, నవతన్, బట్టు జవహర్, ఇర్ఫాన్, కాలేరు అఖిల్ మహర్షి తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ వందేళ్ల సభను విజయవంతం చేయండి...

**లక్ష్మీదేవిపల్లి, జనవరి 13 ప్రభాతవార్త:**




భద్రాద్రి కొత్తగూడెం లక్ష్మీదేవి పల్లి మండలం శేషగిరి నగర్ గ్రామపంచాయతీ లో భారత కమ్యూనిస్టు పార్టీ 100 సంవత్సరాల ముగింపు సభ జనవరి 18 తేదీన జరిగే భారీ బహిరంగ సభను జయప్రదం చేయవలసిందిగా శేషగిరి నగర్ రావడం జరిగినది. ఈ కార్యక్రమంలో లక్ష్మీదేవిపల్లి మండల కార్యదర్శి లక్ష్మీపతి, సహాయ కార్యదర్శి దారా శ్రీను, యువజన సంఘం నాయకుడు సాయి, జిల్లా కౌన్సిల్ సభ్యురాలు ఆర్గనైజ్ సెక్రటరీ కరిష రత్నకుమారి, ఉప సర్పంచ్ రామ్ రెడ్డి, వార్డు నెంబర్స్ ధర్మ, రాములు, గ్రామ సిపిఐ కార్యదర్శి అంబేద్కర్, బానోత్ శాంతి, పాకాల లక్ష్మి, రేణిగుంట్ల లక్ష్మి,మదనమ్మ, కుంటి పుష్ప, రాజమణి, వెంకట నరసమ్మ, జై మునిసా వీరందరి సారథ్యంలో వాల్ పోస్టర్ ఆవిష్కరించడం జరిగినది.

# టీజీవో క్యాలెండర్ ఆవిష్కరించిన కలెక్టర్

**కొత్తగూడెం ఎడ్యుకేషన్, జనవరి 13 ప్రభాతవార్త:**



కలెక్టరేట్ కార్యాలయంలో తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం (టీజీఓ) క్యాలెండర్‌తో పాటు సెంట్రల్ యూనియన్ రాష్ట్ర స్థాయి డైరీని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లా అభివృద్ధిలో టీజీఓల పాత్ర గణనీయమని పేర్కొన్నారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలన్నారు. అలాగే శాఖల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేసేందుకు సిఎస్ఆర్ నిధులను సమకూర్చి జిల్లా అభివృద్ధికి మరింతగా కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమం లో అడిషనల్ కలెక్టర్ డి. వేణుగోపాల్, టీజీఓస్ సంఘం జిల్లా అధ్యక్షులు సంగం వెంకట పుల్లయ్య,కార్యదర్శి వి. మహేష్, జిల్లా ఇంటర్ విద్యా శాఖాధికారి హెచ్ వెంకటేశ్వర్లు,కార్యవర్గ బాధ్యులు రాజి రెడ్డి, బండి వెంకటేశ్వర్లు, రవి కిరణ్, , జివిఆర్ లక్ష్మణ్ రావు, డి. వెంకటేశ్వర్లు, కామేశ్వరరావు,చంద్రమోహన్ మూర్తి, దినేష్, టీజీవోస్ పాలిటెక్నిక్ శ్రీకాంత్ ,శ్రీనివాస్, జూనియర్ కాలేజి ఖాసీం, తదితరులు పాల్గొన్నారు.

# పాత పాల్వంచలో ముగ్గుల పోటీలు...

**లక్ష్మీదేవిపల్లి, జనవరి 13 ప్రభాతవార్త:**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ ప్రఖండ లోని పాత పాల్వంచ రామానంద తీర్థ కాలనీలో ఈ రోజు విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ సందర్భంగా ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో కాలనీకి చెందిన మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు. మొదటి బహుమతి విజేతగా డేగల నాగలక్ష్మి, ద్వితీయ బహుమతి విజేతగా నీలం అమృత వర్శిని, తృతీయ విజేత గా గంగాధరి ఇందుమతి గెలుపొందారు. విజేతలకు ముఖ్య అథిదిగా పాల్గొన్న విశ్వహిందూ పరిషత్ తెలంగాణ రాష్ట్ర మందిర అర్చక పురోహిత్ సహ ప్రముఖ్ వోరుగంటి సురేష్ కుమార్ బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ ఖమ్మం విభాగ్ సంఘటన కార్యదర్శి గడిదేశి వెంకటేశ్వర్లు, విభాగ్ మాతృశక్తి సంయోజిక రేగడి విజయలక్ష్మి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సంఘటన కార్యదర్శి గంగాధరి సీత, జిల్లా బజరంగ్దళ్ సహ సంయోజక్ మధుసూదన చారీ, దుర్గావాహిని జిల్లా సంయోజిక గంగాధరి ఇందుమతి, పాల్వంచ ప్రఖండ అధ్యక్షులు గుగులోత్ లింబా నాయక్ , ప్రఖండ ఉపాధ్యక్షులు చల్లా లింగన్న, ప్రఖండ మాతృశక్తి సంయోజిక మందా వెంకటరమణ, ప్రఖండ బజరంగ్దళ్ విద్యార్థి ప్రముఖ్ గడిదేశి సాయి భరత్, కాలవ అక్షయ్, గడిదేశి ఆదిత్య, గడిదేశి చాణక్య, గడ్డం చరణ్ సాయి తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.



# ప్రధాన ఆసుపత్రిలో జాతీయ రహదారి భద్రతా వారోత్సవాలు






**కొత్తగూడెం, జనవరి 13 ప్రభాతవార్త:**

ఈనెల 11 నుంచి 17 వ తేదీ వరకు భారతదేశ వ్యాప్తముగా నిర్వహించే జాతీయ రహదారి భద్రతా వారోత్సవాల కార్యక్రమం లో భాగముగా మంగళవారము నాడు సింగరేణి ప్రధాన ఆసుపత్రి నందు జాతీయ రహదారి భద్రతా వారోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏసిఎంఓ ఎం.ఉష హాజరై సింగరేణి ప్రధాన ఆసుపత్రిలోని ఉద్యోగులకు రహదారి భద్రతపై అవగాహన కల్పించారు. ఈ సంధర్భముగా ఏసిఎంఓ ఎం.ఉష మాట్లాడుతూ... ఉద్యోగులందరూ రహదారి భద్రతా నియమాలపై అవగాహన కలిగిఉండాలనే ఉద్దేశం తో చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఆర్.కిరణ్ రాజ్ కుమార్ ఆదేశాల మేరకు ఈ రోజు జాతీయ రహదారి భద్రతా వారోత్సవాల సంధర్భముగా రహదారులపై ప్రయాణించే, డ్రైవింగ్ చేసే సమయంలో తీసుకొనవలసిన చర్యలపై అవగాహన కార్యక్రమం నిర్వహించుకుంటున్నామని, ద్విచక్ర వాహనం నడిపేటప్పుడు హెల్మెట్, కారులో ప్రయాణించేటప్పుడు సీట్ బెల్ట్ తప్పనిసరిగా ధరించాలి అని, మద్యం సేవించి అస్సలు వాహనం నడపకూడదు అని, డ్రైవింగ్ చేసే సమయంలో మొబైల్ ఫోన్‌లను ఉపయోగించకూడదు అని, ట్రాఫిక్ నియమాలను పాటించడం ద్వారా ప్రమాదాలను నివారించి ప్రాణాలను కాపాడుకోవచ్చని మీ భద్రతే మీ కుటుంబ భద్రత అని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఏసిఎంఓ ఎం.ఉష, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ డి. లలిత, వెల్ఫేర్ ఆఫీసర్ ఎండి.ఖలీల్ అహ్మద్, సూపరింటెండెంట్ లు, డాక్టర్లు, మరియు మెయిన్ ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# సిపిఐ శతాబ్ది సంబురం.. సబ్బండ వర్గాల పండుగగా మారింది

**- శతాబ్ది ఉత్సవాలు ప్రజల కోసం, ప్రజలతోనే: బాగం హేమంతరావు**

**- కూరగాయల మార్కెట్‌లో ఎర్ర బెలూన్ల వరద**

**- శతాబ్ది సభకు జనహోదా పిలుపు**

ఖమ్మం టౌన్ ప్రభాతవార్త :



భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) శతాబ్ది ఉత్సవాలు సబ్బండ వర్గాల పండుగగా కొనసాగుతున్నాయని సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు అన్నారు. వందేళ్ల కమ్యూనిస్టు పార్టీ చరిత్రలో అన్ని వర్గాల ప్రజల కోసం నిరంతరం పోరాడిన ఏకైక పార్టీ సిపిఐ మాత్రమేనని ఆయన పేర్కొన్నారు. మంగళవారం బైపాస్ రోడ్డులోని కూరగాయల మార్కెట్ వద్ద శతాబ్ది ముగింపు బహిరంగ సభ ప్రచారంలో భాగంగా సిపిఐ నాయకులు ఎర్ర బెలూన్లను గాలిలోకి ఎగురవేశారు. బెలూన్లకు పార్టీ జెండాలను కట్టి పంటపొలాలా ఆకాశాన్ని అలంకరించిన దృశ్యం ఆకట్టుకుంది. హేమంతరావు మాట్లాడుతూ పార్టీ ఆవిర్భావం నుంచి ప్రజా సమస్యల పరిష్కారమే సిపిఐ ప్రధాన ఎజెండా అని తెలిపారు. "మా త్యాగాలు వృథా కాలేదు.. శతాబ్దపు పోరాట ఫలితంగా దున్నే వానికి భూమి వచ్చింది, బ్యాంకుల జాతీయీకరణ జరిగింది, కార్మికులు శ్రమ దోపిడీ నుండి విముక్తి పొందారు" అని గుర్తుచేశారు. మతోన్మాద శక్తులు మళ్లీ ప్రజల మధ్య చిచ్చుపెట్టే ప్రయత్నం చేస్తున్నాయని, అలాంటి వాటిని ఎదుర్కొనే సమరశీల పోరాటాలకు ప్రజలను సిద్ధం చేయడమే ఈ శతాబ్ది ఉత్సవాల ప్రధాన లక్ష్యమన్నారు. జనవరి 18న జరగనున్న శతాబ్ది బహిరంగ సభకు వేలాదిగా తరలి రావాలని పిలుపునిచ్చారు. ఇతర పాలకులు ఎవరైనా అయినా ప్రజల పక్షాన ప్రశ్నించడం, అణిగిన వర్గాల కోసం పోరాడడమే కమ్యూనిస్టు పార్టీల వందేళ్ల ప్రయాణమని ఆయన స్పష్టం చేశారు. కార్మికులు, రైతులు, మహిళలు, విద్యార్థులు, యువజనులు, నిరుద్యోగులు అన్ని వర్గాల పక్షాన పోరాటాలు సాగించామని, ఆ పోరాటయాత్రలో అనేక మంది అమరులయ్యారని పేర్కొన్నారు. శతాబ్ది సందర్భంగా వారి త్యాగాలను స్మరించుకుంటూ భవిష్యత్తు పోరాటాలకు పునరంకితం అవుతామని తెలిపారు. "అధికార పార్టీల మాదిరి సీట్ల కోసం కాదు.. సమసమాజం కోసం కమ్యూనిస్టు పార్టీ పుట్టింది. మరో వెయ్యేళ్లైనా కమ్యూనిస్టులు త్యాగాలకు వెనుకాడరు" అని హేమంతరావు ధృఢంగా అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్, సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్ రెడ్డి, బాధ్యులు మేకల శ్రీనివాసరావు, ఏనుగు గాంధీ, క్లైమెంట్, శింగు నర్సింహారావు, పోటు కళావతి, తాటి వెంకటేశ్వరరావు, సీతామహాలక్ష్మి, సాంబశివరెడ్డి, గాదె లక్ష్మీనారాయణ, నానబాల రామకృష్ణ తదితర నాయకులు పాల్గొన్నారు.

## వికాస్ స్కూల్‌లో సంక్రాంతి సంబరాలు

ఖమ్మం విద్యా విభాగం జనవరి 13, ప్రభాతవార్త:







ఖమ్మం గట్టయ్య సెంటర్ లోని వికాస్ స్కూల్లో సంక్రాంతి సంబరాలు అంబరాన్ని అంటాయి. సంక్రాంతి భోగి మంటలలో, బొమ్మల కొలువులతో, రంగు రంగుల రంగవల్లులతో, గొబ్బెమ్మలతో, హరిదాసు కీర్తనలు పాఠశాలలో మారుమోగాయి. ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు విద్యార్థినీ, విద్యార్థులు ఉత్సాహంగా వేడుకలను జరుపుకున్నారు. విద్యాసంస్థల కరస్పాండెంట్ లావణ్య కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు. బొమ్మల కొలువులు, ఎడ్లబండిని, పిల్లలచే హరిదాసువేషధారణను, గాలిపటాలను ఏర్పాటుచేసి పల్లె వాతావరణం ప్రతిబింబించే లాగా పాఠశాల ఆవరణను ముస్తాబు చేశారు. అనంతరం చిన్నారులకు బోగిపండ్లను వేసి దీవించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం విద్యార్థిని విద్యార్థులు సిబ్బంది పాల్గొన్నారు.

## అశ్వరావుపేటలో ఎమ్మెల్యే ఆధ్వర్యంలో చంద్రుగొండ సర్పంచుల సందడి

**- నూతన సర్పంచులను సన్మానించిన మంత్రి పొంగిలేటి, ఎంపీ , ఎమ్మెల్యే జారే**



**చంద్రుగొండ ప్రభాతవార్త:** చంద్రుగొండ మండలంలోని గత నెల సర్పంచ్ ఎన్నికల్లో గెలుపొందిన కాంగ్రెస్ సర్పంచులను సన్మానించే అందుకు అశ్వరావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారే ఆదినారాయణ అధ్యక్షతన పేట ఓ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటుచేసిన సన్మాన సభలో మంగళవారం చంద్రుగొండ కాంగ్రెస్ సర్పంచులు, ఉపసర్పంచ్ సందడి చేసినారు చంద్రుగొండ మండలంలో 14 గ్రామ పంచాయతీలుగాను 10 గ్రామపంచాయతీ సర్పంచులను కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించుకొని సన్మాన కార్యక్రమాన్ని అన్ని తానై మండలంలో ఓ సీనియర్ నాయకుడు కాంగ్రెస్ పార్టీనీ తన భుజాలపై వేసుకొని మిగిలిన మండలాలు కంటే ఎక్కువ శాతం కాంగ్రెస్ సర్పంచులు గెలిపించుకొని తనను ఆదర్శంగా తీసుకునేలా సాక్షాత్తు రెవిన్యూ మంత్రి పొంగిలేటి నోట నుండి వచ్చేలా చంద్రుగొండ సీనియర్ నాయకుడు ఆధ్వర్యంలో సర్పంచులను ఉప సర్పంచులను మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి, మరియు ఎంపీ రామ సహాయ రఘు రామిరెడ్డి ,ఎమ్మెల్యే జారే ఆదినారాయణ చేతుల మీదుగా గ్రామపంచాయతీ వారిగా గ్రామ సర్పంచులను శాలువాలతో ఘనంగా సన్మానించి నూతన వస్త్రాలను బౌకరించినారు. ఈ కార్యక్రమంలో చంద్రుగొండ మండలాన్ని ఆదర్శంగా చూపెట్టేలా చంద్రుగొండ మండలం 14 గ్రామపంచాయతీలు గాను ఆ నాయకుడు ఇలాకం.... గ్రామపంచాయతీ లో తన తనయుడునీ సర్పంచిగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడంతోపాటు అదే దారిలోఎమ్మెల్యే జారే ఆదినారాయణకి ఇష్టమైన బెండలపాడు గ్రామ లో ముఖ్యమంత్రి పర్యటించిన బెండలపాడు గ్రామపంచాయతీని సైతం కాంగ్రెస్ సర్పంచ్ గా ఏకగ్రీవంగా ఎన్నుకొని గ్రామపంచాయతీ ఎన్నికల్లో మండలంలో అధికార పార్టీ సర్పంచుల గెలుపే లక్ష్యంగా ఆ నాయకుడు అడుగులు వేస్తూ పార్టీని బలోపేతం చేస్తున్న క్రమంలో మండలంలో స్థానిక ఎమ్మెల్యే జారే ఆదేశాల మేరకు గ్రామాలలో ఎంపిక చేసిన అభ్యర్థులను కాకుండా మండలంలోకాంగ్రెస్ పార్టీ కొందరు నాయకులు ప్రతిపక్ష పార్టీ అయినా బిఆర్ఎస్ తో పొత్తు పెట్టుకొని అధిష్టానం నియమించిన వ్యక్తులను ఓడించే అందుకు కొందరు తమ పార్టీ సీనియర్ నాయకుల ప్రయత్నాలను తన రాజకీయ అనుభవంతో చక్రం తిప్పి గెలిపించి అధిష్టానానికి కానుకగా ఇచ్చిన గ్రామపంచాయతీలు దామరచర్ల , రావికంపాడు, వెంకటాయ తండా, గానుగపాడు, ఈ గ్రామపంచాయతీలలో బిఆర్ఎస్ తో పొత్తు పెట్టుకున్న కాంగ్రెస్ నాయకులు కంగుతినేలా అధిష్టానం నిర్ణయించిన వ్యక్తులను తనదైన శైలి తో తన రాజకీయ అనుభవాన్ని ఉపయోగించి గెలిపించి. నాడు మండలంలో 14 గ్రామపంచాయతీలకు గాను 14 గ్రామపంచాయతీలు గెలిపియ్యాలన్న లక్ష్యాన్ని కొందరు సీనియర్ నాయకులు వల్ల నాలుగు గ్రామ పంచాయతీలను కోల్పోవడం జరిగింది అన్నారు అందుకు బాధ్యత మా నాయకులు తప్పు కనిపిస్తుంది దాన్ని సరి చేసుకోవలసిన బాధ్యత మాపై ఉంది. పాత కాంగ్రెస్ కొత్త కాంగ్రెస్ అంటూ కొందరు సీనియర్ నాయకులు పార్టీ పగ్గాలు మాకు ఇవ్వట్లేదు అంటూ ఉంటూ గ్రామపంచాయతీలో సర్పంచులను ఓడిపోయి మండలంలో కాలం గడిపిస్తున్న నాయకులకు ఈ సందర్భంగా ప్రభాత వార్త మహేష్ బాబు సినిమా డైలాగ్ సరిపోతుంది హీరో మహేష్ బాబు అన్నట్లుగా ఎప్పుడు వచ్చామన్నది కాదు బుల్లోడు దిగిందా లేదా అన్నట్లుగా పార్టీలోకి ఎప్పుడు వచ్చామన్నది పక్కన పెడితే గెలిపించుకున్నామా లేదా అనిలా మండలంలోని 14 గ్రాము పంచాయతీలకుపదిమంది కాంగ్రెస్ సర్పంచులుగా గెలిపించుకొని తన మార్కును అధిష్టానం లో ప్రూ చేసుకున్న నాయకుని చూసి అయినా మిగిలిన మండలాల నాయకులు ఆదర్శంగా తీసుకోనీ పార్టీని బలోపేతం చేయాలని మంత్రి పొంగిలేటి శ్రీనివాసరెడ్డి హెచ్చరికలు జారీ చేసినట్లు తెలుస్తుంది.




## 18న సిపిఐ శతాబ్ది సభ

**- రైతులు భారీగా తరలిరండి**

**- ఖమ్మంలో రైతు సంఘం ఆధ్వర్యంలో భారీ ట్రాక్టర్ ర్యాలీ**

**- వ్యవసాయ రంగ రక్షణకు సిపిఐ పోరాటం అవసరం**

**- కొండపర్తి గోవిందరావు**

ఖమ్మం టౌన్ ప్రభాతవార్త :



భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) శతాబ్ది ఉత్సవాల సందర్భంగా ఈనెల 18న ఖమ్మంలో జరగనున్న ముగింపు సభకు రైతులు పెద్ద సంఖ్యలో తరలి రావాలని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు, రైతు సంఘం జిల్లా కార్యదర్శి కొండపర్తి గోవిందరావు రైతులను కోరారు. పార్టీ ఆవిర్భావం నుంచి రైతాంగ సమస్యల కోసం నిరంతరం పోరాడిన పార్టీ సిపిఐ మాత్రమేనని ఆయన పేర్కొన్నారు. శతాబ్ది ఉత్సవాల ప్రచార కార్యక్రమాల్లో భాగంగా మంగళవారం ఖమ్మం నగరంలో రైతు సంఘం ఆధ్వర్యంలో భారీ ట్రాక్టర్ ర్యాలీ నిర్వహించారు. సిపిఐ కార్యాలయం వద్ద గోవిందరావు జెండా ఊపి ర్యాలీకి ప్రారంభం పలికారు. బైపాస్ రోడ్డు, బస్టాప్, మయూరి సెంటర్, వైరా రోడ్డు, జెడ్పి సెంటర్, ఇల్లందు క్రాస్ రోడ్డు, ఎన్టీఆర్ విగ్రహం మీదుగా ర్యాలీ తిరిగి పార్టీ కార్యాలయానికి చేరుకుంది. ఈ సందర్భంగా మాట్లాడిన గోవిందరావు, దేశవ్యాప్తంగా వ్యవసాయ రంగం సంక్లిష్ట పరిస్థితిని ఎదుర్కొంటోందని తెలిపారు. మోడీ ప్రభుత్వం వ్యవసాయం, వ్యవసాయ విధానాలను కార్పొరేట్ల చేతుల్లోకి అప్పగించేందుకు ప్రయత్నిస్తోందని ఆరోపించారు. రైతుల పోరాటాల ఫలితంగా నల్ల చట్టాలను వెనక్కి తీసుకున్నా, ప్రభుత్వమే ఇప్పుడు దొడ్డిదారిన వాటిని మళ్లీ ప్రవేశపెట్టే యత్నం చేస్తోందని అన్నారు. సిపిఐ శతాబ్ది ఉత్సవాల ముగింపు సభలో రైతుల ప్రత్యేక ప్రదర్శన ఆకర్షణగా ఉండబోతోందని, రైతు వేషధారణలో ఎక్కువ సంఖ్యలో రైతులు పాల్గొనాలని గోవిందరావు విజ్ఞప్తి చేశారు. రైతాంగ సమస్యల పరిష్కారం కమ్యూనిస్టు పార్టీ పోరాటాల ద్వారానే సాధ్యమవుతుందని ఆయన స్పష్టం చేశారు. ఈ బహిరంగ సభకు విదేశీ ప్రతినిధులు, సిపిఐ జాతీయ నాయకులతో పాటు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా హాజరుకానున్నారు. ర్యాలీ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు మిడికంటి వెంకటరెడ్డి, బానోత్ రాంకోటి, బాగం ప్రసాద్, ఏలూరి భాస్కర్రావు తదితరులు పాల్గొన్నారు.



# ప్రాగైతిహాసిక మెగాలిథిక్ స్థలంలో పురావస్తు తవ్వకాల ప్రారంభం





**పినపాక, ప్రభాతవార్త, జనవరి 13:**

పురావస్తు సర్వే ఆఫ్ ఇండియా (ఏఎస్ఐ), హైదరాబాద్ సర్కిల్ ఆధ్వర్యంలో మండల పరిధిలోని దేవనగరం-పాండురంగాపురం గ్రామ పరిధిలో ఉన్న ప్రాగైతిహాసిక మెగాలిథిక్ స్థలంలో మంగళవారం పురావస్తు తవ్వకాలు ప్రారంబించారు. పురావస్తు సర్వే ఆఫ్ ఇండియా హైదరాబాద్ సర్కిల్ అధికారులుతెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. (18 4̥48" ఉత్తర అక్షాంశం, 80 41̥52"తూర్పు రేఖాంశం)తవ్వకాలను పురావస్తు సర్వే ఆఫ్ ఇండియా, హైదరాబాద్ సర్కిల్ సూపరింటెండింగ్ ఆర్కియాలజిస్ట్ డా. నిఖిల్ దాస్ ఎన్. అధికారికంగా ప్రారంభించారు. ఈ తవ్వకాల ప్రారంభం, ప్రాంతంలోని ప్రాచీన సాంస్కృతిక వారసత్వాన్ని శాస్త్రీయంగా తవ్వి, లిఖితపూర్వకంగా నమోదు చేసే దిశగా ఒక ముఖ్యమైన అడుగుగా నిలుస్తుందన్నారు. స్థల ప్రారంభ కార్యక్రమంలో అసిస్టెంట్ ఆర్కియాలజిస్ట్ డా. సాయి కృష్ణ ఈ కన్జర్వేషన్ అసిస్టెంట్ మల్లేశం మడపల్లి, మార్క్స్మాన్ పండు యాదవ్, నిఖిల్ ప్రియదర్శి (రిసెర్చ్ స్కాలర్)తో పాటు ఏఎస్ఐ సిబ్బంది ఇబ్రహీం షరీఫ్, మనోహర్ సైనీ, ఆదర్శ్ ప్రతాప్, సచిన్ బోరా తదితరులు పాల్గొన్నారు. జనంపేట స్థలం, ఉపరితలంపై కనిపించే మెగాలిథిక్ సమాధి నిర్మాణాల ఆధారాలతో ఒక ముఖ్యమైన ప్రాగైతిహాసిక మెగాలిథిక్ స్థలంగా గుర్తించబడింది. ప్రస్తుతం కొనసాగుతున్న తవ్వకాలతో ఈ స్థలానికి సంబంధించిన ఇనుపయుగ-మెగాలిథిక్ సంస్కృతుల పురావస్తు ఆధారాల స్వరూపాన్ని అవగాహన చేయడం లక్ష ్యంగా పెట్టుకున్నారు. అదేవిదంగా ఈ స్థల కాలక్రమాన్ని నిర్ధారించడం, ఈ ప్రాంతంలోనూ, ద్వీపకల్ప భారతదేశంలోనూ ఉన్న సమకాలీన సమాధి స్థలాలతో దీని సంబంధాన్ని తెలుసుకోవడం, ఈ ప్రాంతానికి చెందిన ప్రజల సామాజిక-ఆర్థిక పర్యావరణ పరిస్థితులను అధ్యయనం చేయడం, సాధ్యమైనంత వరకు ఈ స్మారకాలను నిర్మించిన ప్రజల నివాస ప్రాంతాలను గుర్తించడం సైతం ఈ తవ్వకాల లక్ష్యాలలో భాగంగా ఉన్నాయి. స్థానిక ప్రజల్లో సాంస్కృతిక అవగాహన పెంపొందించేందుకు, వారసత్వ పరిరక్షణ ప్రాముఖ్యతను తెలియజేయేందుకు స్థల పరిసరాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఈ తవ్వకాలు శాస్త్రీయ పురావస్తు పద్ధతులైన స్థరాల ఆధారిత తవ్వకాలు, సమగ్ర లిఖితపూర్వక నమోదు, శాస్త్రీయ నమూనాల సేకరణతో నిర్వహించబడుతున్నాయి. ఈ పరిశోధన ఫలితాలు తెలంగాణతో పాటు విస్తృత డెక్కన్ ప్రాంతంలోని ప్రాగైతిహాసిక, మెగాలిథిక్ సంస్కృతులపై అవగాహనను మరింత విస్తరించనున్నాయని ఆశిస్తున్నారు. ప్రాంతంలోని పురావస్తు వారసత్వాన్ని పరిరక్షి ంచడంలో ప్రజల అవగాహన, స్థానిక సహకారం ఎంతో ముఖ్యమని పురావస్తు సర్వే ఆఫ్ ఇండియా స్పష్టం చేసింది. తవ్వకాల విశ్లేషణ పూర్తయ్యాక, పూర్తి వివరాలను వెల్లడించనున్నాట్లు అధికారులు తెలిపారు.

# పేద కుటుంబాల ఆత్మగౌరవం ఇందిరమ్మ ఇళ్ల పథకం

**- ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు**

**- ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే**

**అశ్వాపురం, ప్రభాతవార్త జనవరి 13:**





తెలంగాణ రాష్ట్రంలో గత పదేళ్లుగా పేదల సమస్యలను విస్మరించి, ఇళ్ల పేరుతో కేవలం హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసిన పాలనకు తెరదించి, పేదల జీవితాల్లో నిజమైన మార్పు తీసుకొచ్చే దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతోందనిపినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు అన్నారు. అశ్వాపురం గ్రామపంచాయతీ పరిధిలో ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద లబ్ధిదారులు కడారి సరిత - వీరన్న కుటుంబానికి మంజూరై నిర్మాణం పూర్తయిన ఇంటి గృహ ప్రవేశ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వం పేదల ఇళ్ల విషయంలో నిరక్ష్యల్ల చేసిందని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చామాటలు కాకుండా పనులు చేసి చూపిస్తోందని అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం అనేది నాలుగు గోడల నిర్మాణం మాత్రమే కాదని, పేద కుటుంబాలకు ఆత్మగౌరవం, భద్రత, భవిష్యత్తుపై నమ్మకం కల్పించే చారిత్రాత్మక కార్యక్రమమన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని పకడ్బందీగా అమలు చేయడంలో రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటూ, నాణ్యత, పారదర్శకతతో ప్రతి పేద కుటుంబానికి ఇల్లు చేరేలా కృషి చేస్తున్నారని, పేదల ఇళ్ల విషయంలో ఎక్కడా రాజీ పడటం లేదని, అర్హులైన వారికి ఇల్లు అందాలనే దృఢ సంకల్పంతో ఈ పథకాన్నిముందుకుతీసుకెళ్తున్నారని ప్రశంసించారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం అమలులో ఎలాంటి అవకతవకలకు తావులేకుండా ప్రతి ఇంటి నిర్మాణాన్ని తాను వ్యక్తిగతంగా పర్యవేక్షిస్తానని, పినపాక నియోజకవర్గంలో ప్రతి పేద కుటుంబానికి ఇల్లు వచ్చే వరకు వెనక్కి తగ్గేది లేదని వారు అన్నారు.

# చింతిర్యాల కాలనీలో పశువైద్య శిభిరం

**అశ్వాపురం, ప్రభాతవార్త జనవరి 13:**



చింతిర్యాల కాలనీ లో జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ వారి సహకారం తో మండల పశు వైద్యాధికారి రూబీనా ఫర్వీనా అద్వర్యం లో పశువులకు వైద్య శిభిరం నిర్యహించారు. ఈ శిభిరం లో గేదె లకు గర్భ కోశ వ్యాధులకు చికిత్స చేసి దూడలకు, మేకలకు, జీవాలకు నట్టల నివారణ మందులు తాపించి వాటి పోషణకు సంబంధించిన సలహాలు సూచనలు రైతులకు తెలియచేశారు. ఈ కార్యక్రమం లో చింతిర్యాల కాలనీ గ్రామ సర్పంచ్ కోర్సా అలివేలు, ఉప సర్పంచ్ వెన్న అశోక్ కుమార్, వార్డ్ సభ్యులు రావులపల్లి వెంకట నర్సయ్య, గోపాల మిత్ర సూపర్ వైజర్. జక్కరయ్య, పశు వైద్య సిబ్బంది వెటర్నరీ అసిస్టెంట్ ఎ. అరుణ, రాజబాబు, గోపాల మిత్ర అలవాల నాగరాజు, మహేష్, అరవింద్ గ్రామస్తులు పాల్గొన్నారు.




# సిపిఐ బహిరంగ సభను జయప్రదం చేయండి

**- ఏఐటియూసి మండల కార్యదర్శి తోగటి కుమార్**

**పినపాక, ప్రభాతవార్త, జనవరి 13:**



సిపిఐ శతజయంతి ఉత్సవాల సందర్భంగా జనవరి 18న ఖమ్మంలో జరిగే భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలని ఏఐటియుసి మండల కార్యదర్శి తోగటి కుమార్ అన్నారు. ఈ సందర్భంగా అయన మంగళవారం మాట్లాడుతూ బహిరంగ సభ జనవరి 18న ఖమ్మంలో ఏర్పాటు చేస్తున్నామని, మండల పరిధిలోని పార్టీ కార్యకర్తలు, ప్రజా సంఘాలు, ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. స్వాతంత్ర్య పోరాటం నుంచి నేటి వరకు ప్రతీ ప్రజా సమస్యల పరిష్కరించే పోరాటంలో కమ్యూనిస్టు పార్టీ కీలక పాత్ర ప్రధానంగా ఉందన్నారు. కేంద్రంలోని బిజేపీ ప్రభుత్వం మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధిహామీ పథకం పేరును వీబీజీరామ్‌జీగా మార్చి చట్టం చేశారన్నారి విమర్శించారు. కార్యక్రమంలో హమాలీ కార్మికులు, ప్రజాసంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# హెల్మెట్‌ను వీడొద్దు.. ప్రాణాలు వదలొద్దు..

**- ఎస్డిపిఓ వంగా రవీందర్ రెడ్డి**

**అశ్వాపురం, ప్రభాతవార్త జనవరి 13:**



అశ్వాపురంలోని ఎస్ కే టి ఫంక్షన్ హాల్ నందు రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా జనవరి 13 నుండి 24వ తేదీ వరకు జరుగుతున్న అరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా గ్రామ ప్రజలతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎస్డిపిఓ మణుగూరు వంగా రవీందర్ రెడ్డి హాజరై రోడ్డు భద్రత నియమాల గురించి ప్రజలకు తెలియచేశారు, ముఖ్యంగా తల్లిదండ్రులు మైనర్ లకు వాహనాలు ఇవ్వవద్దని, ప్రతి ఒక్కరూ వాహనాలు నడిపేటప్పుడు విధిగా హెల్మెట్ ధరించడం అలవాటు చేసుకోవాలని, ప్రమాదాల బారిన పడి ప్రాణాలు విడవద్దని, పెద్ద వాహనాలు నడిపేటప్పుడు సీట్ బెల్ట్ విధిగా పెట్టుకోవాలని, ఇటువంటి భద్రతా నియమాలు ప్రతిఒక్కరు పాటించాలన్నారు. అదే విధంగా ఇట్టి సమావేశంలో రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన వారి కుటుంబ సభ్యులు కూడా పాల్గొని తమ కుటుంబాల వలె ఎవరూ ఇబ్బంది పడకూడదని తగిన రోడ్డు భద్రత నియమాలు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అశ్వాపురం సర్పంచ్ సదర్ లాల్ ఉపసర్పంచ్ తుళ్లూరుప్రకాష్ రావు, తురుమల గూడెం సర్పంచ్ జాను, చింతిర్యాల గూడెం సర్పంచ్ కుర్సం అలివేలు, మండలంలోని వివిధ పార్టీల నాయకులు వ్యాపారస్తులు యువకులు మరియు పాత్రికేయులు పాల్గొన్నారు.

## అక్రమంగా డబ్బులు వసూలు సరికాదు

ఇల్లందు, జనవరి 13, ప్రభాతవార్త:



పట్టణంలోని ఓ పాఠశాల యాజమాన్యం వార్షికోత్సవాల పేరుతో విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి అక్రమంగా డబ్బులు వసూలు చేయడం సరికాదని తెలుగుదేశం పార్టీ కోఆర్డినేటర్ ముద్రగడ వంశీ, తెలుగునాడు విద్యార్థి సమైక్య నాయకులు, సర్పంచ్ చాందావత్ రమేష్ బాబు, దాసరి గోపాల కృష్ణ లు ఆరోపించారు. మంగళవారం స్థానిక విద్యాశాఖ అధికారులకు ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 2న నిర్వహించిన వార్షికోత్సవాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలనే ఉద్దేశంతో ఒక్కో విద్యార్థి నుంచి రూ. 1000 నుంచి 2000 వరకు వసూలు చేసి సుమారుగా రూ.20 లక్షల రూ. 30 లక్షల వరకు సమీకరించినట్లు విమర్శించారు. అదేవిదంగా ఈ వార్షికోత్సవ కార్యక్రమాల్లో పాల్గొనాలంటే తప్పనిసరిగా డబ్బులు చెల్లించాలంటూ ఆదేశాలు జారీ చేసి, కాస్ట్యూమ్స్, డాన్స్ కొరియోగ్రఫీ, ఇతర ఖర్చుల పేరుతో పెద్ద మొత్తంలో వసూళ్లు చేశారని, అలాగే ఇచ్చిన కాస్ట్యూమ్స్ కూడా వెనక్కి తీసుకున్నారని, మానసికంగా వేధించిన ఘటనలు చోటు చేసుకున్నాయని ఆరోపించారు. సాయంత్రం నాలుగు గంటలకు వార్షికోత్సవ కార్యక్రమం అర్ధరాత్రి ఒంటిగంట వరకు నిర్వహించి పిల్లలకు తల్లిదండ్రులకు చలిలో ఎలాంటి సదుపాయాలు కల్పించకుండా మొక్కుబడిగా లడ్డు, మిక్చర్ పొట్లాలు పంచడం విడ్డూరంగా ఉందని విమర్శించారు. ఇలాంటి చర్యలు ప్రభుత్వ విద్యా నిబంధనలకు విరుద్ధమని, ఇదే పాఠశాల గతంలోనూ ఇలాంటి అక్రమ వసూళ్లకు పాల్పడినట్లు సమాచారం ఉందని తెలిపారు. ఈ ఘటనపై తక్షణ విచారణ చేపట్టి సంబంధిత పాఠశాల యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని, భవిష్యత్తులో ఇలాంటి అక్రమ వసూళ్లు జరగకుండా చర్యలు తీసుకోవడంతో పాటు అవసరమైతే పాఠశాల గుర్తింపును కూడా పరిశీలించాలని కోరారు.




ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

## రోడ్డు భద్రత అవగాహన

**- కల్పించిన సిఐ సత్యనారాయణ బోడు,**

**ఎస్సై శ్రీనివాస్ రెడ్డి**

టేకులపల్లి జనవరి 13 ప్రభాతవార్త:



రోడ్డు ప్రమాదాలు బారిన పడి ప్రాణాలు కోల్పోకుండా రోడ్డు భద్రత అవగాహన కల్పించిన టేకులపల్లి సిఐ సత్యనారాయణ బోడు ఎస్సై శ్రీనివాసరెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలు జరగకుండా ఉండాలంటే అందరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించడం సీట్ బెల్టు పెట్టుకోవాలి రోడ్డు ప్రమాదాలు నిరోధించాలంటే రాష్ డ్రైవింగ్ ఓవర్ స్పీడ్ మూలమలుపుల వద్ద క్రాస్ చేయడం మద్యం సేవించి వాహనాలు నడపడం చేయకుండా ప్రతి ఒక్కరూ జాగ్రత్త వహించి రోడ్డు ప్రమాదాలు పారిన పడకుండా ప్రమాదాలను నివారించవచ్చు సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేస్తే ఎదుటి వాహనాన్ని ఢీకొని ఇరువురికి ప్రమాదం జరిగే అవకాశం ఉంటుంది కావున ప్రతి ఒక్కరు జాగ్రత్తలు వహించి రోడ్డు ప్రమాదాలకు నివారించాలని ఈ నెల 13 నుంచి 24 వరకు రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమంలో పాల్గొని ప్రమాదాలను నివారించాలని సీఐ సత్యనారాయణ కోరారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల వేళ పార్టీలో చేరికలు ఉతేజాన్నిస్తుంది

**- మాజీ ఎమ్మెల్యే హరిప్రియ నాయక్**

ఇల్లందు అర్బన్, జనవరి 13, ప్రభాతవార్త:





స్వతంత్రులుగా గెలిచిన ఇద్దరు వార్డు మెంబర్లు 120 కుటుంబాల వారిని యువకులకి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ ఇన్చార్జ్ బానోత్ హరిప్రియ నాయక్.మంగళవారం ఇల్లందు నియోజకవర్గ పరిధిలోని ఇల్లందు మండలం మామిడిగూడెం గ్రామపంచాయతీ సీతానగరం నందు ఇల్లందు మండల అధ్యక్షుడు రమేష్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన చేరికల కార్యక్రమం నందు ఇల్లందు మాజీ శాసనసభ్యులు నియోజకవర్గ ఇంఛార్జ్ బానోత్ హరిప్రియ నాయక్విపార్టీ వ్యవస్థాపక సభ్యులు దిండిగాల రాజేందర్ ఆధ్వర్యంలో స్వతంత్ర అభ్యర్థులుగా గెలిచిన 7 వ వార్డ్ మెంబర్ కల్తీ సారయ్య మరియు తీగల వంచ నుంచి 20 కుటుంబాలు, ఎదలపల్లి గుంపు నుండి 15 కుటుంబాలు, మామిడిగూడెం నుండి 25 కుటుంబాలు, చింతలపూడి నుండి 10 కుటుంబాలు, సుంకర గూడెం నుంచి 30 కుటుంబాలు, సీతానగరం నుండి 24 కుటుంబాలు పార్టీలోకి చేరడం జరిగింది. పార్టీలోకి చేరిన వారిని మాజీ ఎమ్మెల్యే హరిప్రియ నాయక్ గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే హరిప్రియ నాయక్ మాట్లాడుతూతెలంగాణ కోసం పదవులను కూడా గడ్డిపోచలాగా వదిలిపెట్టి ఉద్యమ బాట పట్టిన బాటలో పయనించాలని ఆశిస్తూ గులాబీ పార్టీలో చేరడం అనేది శుభ పరిణామం అని అన్నారు ఇప్పటికే దగా కోరు కాంగ్రెస్ పాలనలో అన్ని వర్గాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వృద్ధులు మహిళలు యువతులు యువకులు, విద్యార్థులు అందరికీ అమలకు సాధ్యం కానీ హామీలను ఇచ్చి గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమాన్ని మరిచిందని, ఉన్నప్పుడు రాష్ట్రం సుభిక్షంగా ఉందని, అటువంటి గులాబీ పార్టీలోకి వెన్నుదన్నుగా ఈరోజు ఇంత మంది యువకులు పార్టీలోకి చేరడం అనేది చాలా గొప్ప విషయమని అన్నారు. పార్టీలోకి చేరిన ప్రతి కార్యకర్తకు అండగా ఉంటానని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ నాయకులు సిలివేరి సత్యనారాయణ, ఇల్లందు ప్రధాన కార్యదర్శి ఖమ్మం పాటీ రేణుక, మండల మాజీ వైస్ ఎంపీపీ దాస్యం ప్రమోదు, టౌన్ అధ్యక్షులు ఎండి జబ్బార్, ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ అజ్మీరా భావ్ సింగ్ నాయక్, మాజీ కోఆప్షన్ సభ్యులు ఘాజీ, టీబీజీకే ఉపాధ్యక్షులు రంగనాథ్, మాజీ ఉపసర్పంచ్ తాండ్ర నాగరాజు, ఏదల్లపల్లి రేణుక, తాటి మోనిక, రామయ్య, కోటి, భాస్కర్, సృజన్ మరియు భారత రాష్ట్ర సమితి కుటుంబ సభ్యులు పాల్గొనడం జరిగింది..

## జేకే 5 ఓ.సి.లో ఒప్పంద కార్మికులు సి.యం.పి.యఫ్ స్లిప్స్

ఇల్లందు అర్బన్, జనవరి 13, ప్రభాతవార్త:



జే.కే 5 ఓ.సి లో పనిచేయుచున్న ఒప్పంద కార్మికులు 202324 సంవత్సరం వరకు తమ సి.యం.పి.యఫ్ ఖాతా నందు జమ అయిన డబ్బులకు సంబంధించిన సి.యం.పి.యఫ్ ఖాతా మార్చి 2024 నాటికి ముగింపు మొత్తం (స్లిప్స్) వివరాలను జే.కే.5 ఓ.సి ఏజెంట్ జాకీర్ హుస్సేన్ మంగళవారం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒప్పంద కార్మికులు అందరూ కూడా సి.యం.పి.యఫ్ రికవరీ అయ్యే విధంగా చూసుకోవాలని దానివల్ల కలిగే ప్రయోజనాలు ప్రతి ఉద్యోగి తెలుసుకోవాలని, అదే విధంగా సి.యం.పి.యఫ్ ఖాతా నందు ఉన్న మొత్తము ఉద్యోగులు తెలుసుకునే విధంగా నూతన విధానాలను అవలంబిస్తామని తెలిపారు. తదుపరి కాంట్రాక్ట్ ఉద్యోగులకు సీఎంపీఎఫ్ కు సంబంధించిన రిఫండ్ క్లైయిమ్స్ పొందిన కి జియం చేతులమీదుగా పే ఆర్డర్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో జే.కే.మేనేజర్ శివప్రసాద్, గుర్తింపు సంఘం పిట్ సెక్రెటరి యాన్.శ్రీనివాస రెడ్డి , ప్రాతినిద్య సంఘం అస్సిసెంట్ పిట్ సెక్రెటరి రమేష్, వెల్ఫేర్ ఆఫీసర్ ఇక్బాల్ షరీఫ్, ఇతర అధికారులు, ఒప్పంద ఉద్యోగులు పాల్గొన్నారు.

## ముగిసిన ప్రత్యేక శీతాకాల శిబిరం

ఇల్లందు, జనవరి 13, ప్రభాతవార్త:



ఇల్లందు ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ తోర్తి జాన్ ఆధ్వర్యంలో నిర్వహించిన 7 రోజుల ప్రత్యేక శీతాకాల శిబిరం మంగళవారం ముగిసింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోరం కనకయ్య మాట్లాడుతూ సేవ చేయడం ద్వారా సమాజం మారుతుందని, సేవ నేర్చుకోవడం ద్వారా యువత భవిష్యత్తు మారుతుందనే నినాదంతో నిర్వహించిన ఈ శిబిరం యువతలో సేవా భావాన్ని మరింత బలపరిచిందని పేర్కొన్నారు. చిన్న వయసులోనే సేవాభావం అలవడితే, పెద్దయ్యాక మరింత బాధ్యతాయుతమైన కార్యక్రమాలు చేపట్టగలుగుతారని తెలిపారు. సమాజ హితానికి అంకితమైన ఎన్ఎస్ఎస్ కార్యక్రమాలు హనుమంతులపాడు యువతలో మంచి మార్పుకు నాంది పలుకుతాయన్నారు. ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు నిర్వహించిన కార్యక్రమాలు ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని కొనియాడారు. అనంతరం ప్లాస్టిక్ వినియోగంపై అవగాహన, మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణ, ఎయిడ్స్ అవగాహన ర్యాలీ, డ్రంక్ అండ్ డ్రైవ్, సైబర్ నేరాలు, మూఢనమ్మకాల నివారణ, పరిశుభ్రత కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించడంపై ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం ఎమ్మెల్యే బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ రామలింగేశ్వర, మార్కెట్ కమిటీ చైర్మన్ బానోత్ రాంబాబు, ఇల్లందు సీఐ తాటిపాముల సురేష్, ఎన్ఎన్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ తొర్తి జాన్, ఎన్ హెచ్ ఆర్సి ఉమెన్ అండ్ చైల్డ్ ఎన్ఫోర్మెంట్ ఆర్గనైజేషన్ స్వచ్ఛంద సేవా చైర్మన్ యండి. మొహిద్దిన్, హాజర్ల రాధా గోవిందు, రాష్ట్ర అధ్యక్షులు ఎం. నాగేశ్వరరావు (జనరల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ, ఖమ్మం జిల్లా హెచ్ఎన్హెచ్ఆర్సి భూపాల్, భద్రాద్రి జిల్లా ఇన్చార్జ్ (ఎన్ హెచ్ఆర్సీ) సిద్ధు, ఎం. నాగేశ్వరరావు, గ్రామ ప్రజలు లక్ష్మీ ్మనారాయణ, మురళీకృష్ణ, హనుమంతు, వెంకట్, వెంకటేష్, అశోక్, నాగేశ్వరరావు, పాపమ్మ, ప్రశాంత్, శ్రీనివాస్, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

## జాతీయ బిసి సంక్షేమ సంఘంక్యాలెండర్

ఇల్లందు అర్బన్, జనవరి 13, ప్రభాతవార్త:



బిసిల ఆత్మీయ సమ్మేళనం నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణలో భాగంగా కొత్తగూడెం పట్టణానికి ఇల్లందు మీదుగా విచ్చేస్తున్నటువంటి జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షులు తెలంగాణ రాష్ట్ర బిసి కుల సంఘాల జెఎసి చైర్మన్ జాజుల శ్రీనివాస్ గౌడ్ ని ఆత్మీయ సమ్మేళనంలో ముఖ్య అతిథులుగా పాల్గొన బోతున్న తెలంగాణ రాష్ట్ర బిసి సంఘాల జేఏసీ కన్వీనర్ మడత వెంకట్ గౌడ్ని మర్యాద పూర్వకంగా ఆహ్వానించి వారికి శాలువాతో సన్మానించి తేనీటి విందులో ఆహ్వానించిన ఇల్లందు మండలాల నాయకులు ఏక్తా హౌస్ బి సీ బహుజన కులాల కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ప్రతీ పేదవాడికి అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

### సెంట్రల్ లైటింగ్‌ను ప్రారంభించిన మంత్రి పొంగులేటి

**దమ్మపేట, జనవరి 13 ప్రభాతవార్త:** ప్రతి పేదవాడికి అండగా ఉంటూ ఇచ్చిన ప్రతి మాటని నిలబెట్టుకుంటూ రాష్ట్రముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతుందని తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖమంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రం దమ్మపేటలో నూతనంగా నిర్మించిన సెంట్రల్ లైటింగ్ డివైడర్‌లను ఎంపీ రామ సహాయం రఘురామరెడ్డి, అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణతోకలిసి పొంగిలేటి ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో పొంగులేటమాట్లాడుతూ ప్రజల దీవెనలతో ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు పూరి చేసుకుంటున్నామని అన్నారు. ఈ క్రమంలో ఇటీవల జరిగిన ఎన్నికల్లో ప్రభుత్వం పై నమ్మకం ఉంచిన ప్రజలు కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను



గెలిపించాలని దమ్మపేటలో కూడా కాంగ్రెస్ సర్పంచ్ భారీ విజయం సాధించారనిఅన్నారు. ఈ సందర్భంగా గెలిచిన అభ్యర్థులకు ఆయన అభినందనలు తెలిపారు. ఇదేవిధంగా రానున్న మున్సిపల్ ఎన్నికల్లోనూ ఏ ఫలితాలు పునరావృతం కానున్నాయని అన్నారు. ఏ ఒక్క పేదవాడు ఆకలితో ఉండకూడదు అన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ సంకల్పమని అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతాయనిహామీ ఇచ్చారు. ఈనెల 28 నుంచి 31 వరకు జరిగే మేదారం సమ్మక్క సారలమ్మ జాతరకోసం ప్రభుత్వం కనివిని ఎరుగని రీతిలో భారీ ఏర్పాట్లు చేస్తుందని,భవిష్యత్ తరాలను దృష్టిలో పెట్టకొని కాకతీయుల కాలం నాటి రాతి కట్టడాలు వలే సుమారు 200ఏండ్ల వరకు చెక్కుచెదరని



విధంగా మేదారంలో నిర్మాణాలుచేపడుతున్నట్లు తెలిపారు. వీటిని ఈనెల 18న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వచ్చి అభివృద్ధి పనులను ఆయన అధికారికంగా ప్రారంభించనున్నట్లు తెలిపారు. అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు కాంగ్రెస్ ప్రభుత్వంకట్టుబడి పని చేస్తుందని మరోసారి ఉద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ విపాటిల్, ఐడిసి ఛైర్మన్ మువ్వావిజయబాబు, కాంగ్రెస్ నాయకులు రమేష్, చిన్నశెట్టి యుగంధర్, సర్పంచ్‌వగడాల రమాదేవి రాంబాబు, ప్రజాప్రతినిధులు అధికారులు పాల్గొన్నారు.

# రూ.15కోట్ల అభివృద్ధి పనులకు పొంగులేటి భూమిపూజ

**అశ్వారావుపేట రూరల్, ప్రభాతవార్త:** అసెంబ్లీ, పార్లమెంట్, పంచాయతీ ఎన్నికల్లో ప్రజలు ఇప్పటికే కర్రకాల్చివాత పెట్టినా.. గత పాలకులకు ఇంకా జ్ఞానం రాలేదని ఒళ్లంతా విషం నింపుకొనిరోర్ల మీద కారుకూతలు కూస్తున్నారని ఆనాటి ప్రభువులకు రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో నాలుగోసారి వాత తప్పదని తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు. మంగళవారంఅశ్వారావుపేటలో పర్యటించిన ఆయన రూ.15కోట్లతో చేపట్టిన అభివృద్ధి పనులకు భూమిపూజ చేసి పనులను ప్రారంభించారు. నూతన మున్సిపాలిటీ భవనం,



మార్కెట్‌భవనాల సముదాయం, పబ్లిక్ టాయిలెట్స్, సిసి రోడ్లు, దొంతికుంట చెరువుసుందరీకరణ పనులను ఎంపి రామ సహాయం రఘురామరెడ్డి, ఎమ్మెల్యే



జారెఆదినారాయణలతో కలిసి ప్రారంభించారు. అనంతరం శ్రీశ్రీ ఫంక్షన్ హాల్లో జరిగిన కాంగ్రెస్ మద్దతుదార్యులైన 60 మంది సర్పంచుల సన్మాన సభలో ఆయనముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పదేళ్ల పాలనలో పేదవాడికి ఇల్లు కట్టించాలనే జ్ఞానం కూడా లేని అప్పటి పాలకులు, ఇప్పుడు అధికారం పోయిందన్న అక్కసుతో సోల్లు వాగుడు వాగుతున్నారని మండిపడ్డారు. పదేళ్లలో నియోజకవర్గానికి కనీసం 10 ఇళ్లు కూడా ఇవ్వని వారు ఇప్పుడు తమ ప్రజా ప్రభుత్వంపై విమర్శలు చేయడం సిగ్గుచేటు అని ఎద్దేవాచేశారు. ఇప్పటికే మూడుసార్లు చెంపచెళ్లు మనిపించిన ప్రజలు, మున్సిపల్ ఎన్నికల్లోనూ అదే తీర్పును పునరావృతం చేస్తారని ధీమా వ్యక్తం చేశారు. అశ్వారావుపేట గిరిజన ప్రాంతంపై ప్రత్యేక శ్రద్ధతో తమ ప్రభుత్వం ఇక్కడకు 4,500 ఇందిరమ్మ ఇళ్లను కేటాయించిందని, ఇది గిరిజన ప్రాంత అభివృద్ధికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందనడానికి నిదర్శనమని పేర్కొన్నారు. అలాగే మేడారం జాతరను 200 ఏళ్ల వరకు చెక్కుచెదరని రీతిలో అద్భుతమైన రాతి కట్టడాలతోపునరుద్ధరిస్తున్నట్లు వెల్లడిరచారు. ఇదే క్రమంలో కొత్తగా ఎన్నికైనసర్పంచులకు ఆయన దిశానిర్దేశం చేశారు. ప్రజలను ఎక్కడా ఇబ్బంది పెట్టకుండా, గ్రామాల్లో నిస్వార్థంగా సేవ చేస్తూ కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయాలని సర్పంచులకు సూచించారు. అనంతరం సంక్రాంతి ముగ్గుల పోటీలను ఎంపి తిలకించారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్



మువ్వా విజయబాబు, జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, డీసీసీఅధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న, కాంగ్రెస్ నాయకులు జూపల్లి రమేష్, సుంకవల్లి వీరభద్రం, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల హక్కులను హరిస్తున్న మోడీ

**దమ్మపేట రూరల్ జనవరి 13 ప్రభాతవార్త :** మోడీ ప్రభుత్వం ఒకవైపు ప్రజా సంక్షేమం అంటూనే మరోవైపు ప్రజలకున్న కొద్దిపాటి హక్కులను, చట్టాలను హరించి వేస్తుందని కార్పొరేట్లకు మాత్రం లక్షల కోట్లు దోచి పెడుతుంది అని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు పిట్టల అర్జున్ అన్నారు. మంగళవారం తొట్టి పంపు గ్రామపంచాయతీ సమన్వయ కమిటీ సమావేశం ధారబోయిన రాధ అధ్యక్షతన జరిగింది. కార్మిక చట్టాలను అమలు చేయకుండా అత్యంత ప్రమాదకరమైన లేబర్ కోడ్లను అమల్లోకి తెచ్చి కార్మికుల హక్కులను హరించి వేస్తుందని అన్నారు. 2008లో ఏర్పడ్డ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి గ్యారెంటీ చట్టం 2005 స్థానంలో ఏర్పాటుచేసిన వి బి జి రామ్ జి స్కీం ఉపాధి కూలీల పొట్ట కొట్టే విధంగా ఉందని ఈ స్కీం రద్దు చేయాలన్నారు. విద్యుత్ సవరణ చట్టం 2025 ద్వారా విద్యుత్ ఉత్పత్తి సరఫరా పంపిణీ బాధ్యతలను కేంద్రం తన చేతుల్లోకి తీసుకుంటుందని ఫలితంగా రైతులు, ప్రజలకు సబ్సిడీలను అందించడం రాష్ట్ర ప్రభుత్వాలకు కష్టంగా మారుతుందని క్రమంగా ఉచిత విద్యుత్ రద్దు చేసేందుకేనని విమర్శించారు సిఐటియు మండల కన్వీనర్ రఘు మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం అప్రజా స్వామికంగా కార్మికులు ఉపాధి కూలీలు రైతులకు వ్యతిరేకంగా తీసుకువచ్చిన చట్టాలను వెనక్కి తీసుకోవాలని ఈనెల 19న కలెక్టరేట్ ఆఫీసుల వద్ద జరిగే ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు.

## రోడ్డు భద్రతపై ప్రజలకు అవగాహన

**దమ్మపేట రూరల్ జనవరి 13 ప్రభాత వార్త** :రోడ్డు భద్రతపై ముష్టిబండ గ్రామంలో ప్రజలకు సిఐ నాగరాజు, ఎస్ ఐ సాయి కిషోర్ రెడ్డి అవగాహన నిర్వహించారు. మంగళవారం ముష్టిబండ గ్రామంలో ప్రమాదాల నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తలపై ప్రజలకు వివరించారు. వాహనదారులు హెల్మెట్ ధరించాలని, కారు డ్రైవింగ్ చేసేటప్పుడు సీట్ బెల్ట్ తప్పనిసరి ఉపయోగించడం ద్వారా ప్రమాదాలు నివారించవచ్చు అన్నారు.మద్యం సేవించి వాహనాలు నడిపితే ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని మైనర్లకు వాహనాలు ఇవ్వడం ద్వారా అనర్థాలు జరుగుతాయన్నారు. గతంలో ఈ ప్రాంతంలో జరిగిన ప్రమాదాలను ఉదాహరించారు. తగు జాగ్రత్తలు పాటించడం ద్వారా ప్రమాదాలు నివారించవచ్చన్నారు. గ్రామస్థులందరితో రోడ్డు భద్రత ప్రతిజ్ఞత చేపించారు. కార్యక్రమంలో సర్పంచ్, ఉప సర్పంచ్, గ్రామస్తులు పాల్గొన్నారు.




## దమ్మపేట తహశీల్దార్‌గా రామ నరేష్

**దమ్మపేట, జనవరి 13 ప్రభాతవార్త:**



దమ్మపేట నూతన తహశీల్దార్‌గా రామ నరేష్ నియామకం కాబడ్డారు. ఇటీవల దమ్మపేటతహశీల్దార్ బదిలీ కావడంతో డిటి ఇంచార్జి తహశీల్దార్‌గానిర్వహిస్తున్నారు. కాగా జిల్లా అధికారులు దమ్మపేట తహశీల్దార్‌గా రామనరేష్‌ను కేటాయించగా మంగళవారం ఆయన ఉన్నతాధికారుల ఆదేశాలమేరకు స్థానిక కార్యక్రమంలో బాధ్యతలు చేపట్టారు.

## రోడ్డు ప్రమాదాల నివారణపై అవగాహన



**అశ్వారావుపేట రూరల్, జనవరి 13 ప్రభాతవార్త:** మండల పరిధిలోని ఊట్లపల్లి గ్రామంలో మంగళవారం రోడ్డు ప్రమాదాల నివారణపైఅవగాహన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఎస్ఐ యయాతిరాజు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ వాహనం తోలేటప్పుడు హెల్మెట్ పెట్టుకోవాలని, కారులో సీటు బెల్టు పెట్టుకోవాలని,మద్యం సేవించి వాహనాలు నడపరాదని, మైనర్లు డ్రైవింగ్ చేయరాదని అన్నారు.మైనర్లు డ్రైవింగ్ చేయడం వలన జరిగే అనర్ధాలను వివరించారు. కావున ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలను పాటించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలోపంచాయతీ సర్పంచ్, ఉప సర్పంచ్, నాయకులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ స్టేషన్‌ల ముసాయిదా జాబితాపై సమావేశం

**అశ్వారావుపేట అర్బన్, జనవరి 13 ప్రభాతవార్త:**



అశ్వారావుపేట పురపాలక సంఘ కార్యాలయంలో మున్సిపల్ కమీషనర్ నాగరాజు ఆధ్వర్యంలో పోలింగ్ స్టేషన్‌ల ముసాయిదా జాబితాపై మంగళవారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ అశ్వారావుపేట మున్సిపాలిటీ పరిధిలో 22 వార్డులకు గాను 35 పోలింగ్ స్టేషన్‌లు ఏర్పాటుకై గుర్తించడం జరిగిందని వార్డులో 750ఓట్లు కంటే పైబడి ఉంటే అదే వార్డుకు మరో పోలింగ్ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఇట్టి పోలింగ్ స్టేషన్‌ల ఏర్పాటుపై ఎటువంటి అభ్యంతరాలు ఉన్నా రాజకీయ పార్టీ శ్రేణులు వ్రాతపూర్వకంగా తెలపాలన్నారు. వాటిని ఎన్నికల కమీషన్ ఆదేశానుసారం సరిచేసి పరిష్కరించం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో ఎంపిడిఓ అప్పారావు, టిపిఎస్ శ్రీనివాస్, పలు రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.



# భోగి పండుగ విశిష్ట మండలంలో మొదలైన సంక్రాంతి సందడి

వైరా రూరల్ జనవరి 13 ప్రభాతవార్త

వైరా మండలం లో సంక్రాతి పండగ సందడి మొదలైంది ముందుగా భోగిమంటలతో ప్రారంభమయ్యే పండగ సంబరాలు ప్రతి గ్రామంలో అంబు రానట్టుతాయి ఈ సందర్భంగా తెల్లవారుజామున భోగి మంటలు వేస్తారు. తెలుగు ప్రజలు జరుపుకునేఅతి పెద్ద పండుగలో సంక్రాంతిఒకటి సూర్యదేవుడు ధనుస్సు రాశి నుంచి మకరంలోకి ప్రవేశించే సమయాన్ని మకర సంక్రాంతి అంటారు. ఈ పండుగ ఒకరోజు ముందు భోగి జరుపుకుంటారు. దక్షి ణ యానానికి భోగిని చివరి రోజుగా పరిగణిస్తారు. అందుకే దక్షి ణ యానంలో పడిన కష్టాలు సమస్యలన్నీ భోగిమంటల రూపంలో అగ్ని దేవుడుకి సమర్పించి రాబోయే ఉత్తరాయన కాలంలో సుఖసంతోషాలను ప్రసాదించాలని పరమార్థమే భోగి పండుగ విశిష్టతని పండితులు చెబుతారు. అందుకే ఈ పవిత్రమైన రోజున తెల్లవారుజామునే నిద్రలేచి భోగిమంటలు వేస్తారు ఇదే రోజున సాయంకాల సమయంలో భోగి పళ్ళు పోస్తారు. సాయంకాలం సమయంలో బొమ్మల కొలువు కూడాజరుపుతారు.



హిందూమత విశ్వాసాలకు విశ్వాసాల ప్రకారం ప్రధాన పండుగలకు ముందు వచ్చే రోజులను భోగి కింద భావిస్తారు మహాశివరాత్రి ముందు శివ భోగి నక చతుర్దేశి అయితే దీపావళి భోగి మహా నవమి దసరా భోగి అంటే పండుగ ముందు వచ్చే కాలాన్నిబోగిగా పిలుస్తారు. పురాణాల ప్రకారం శ్రీ మహావిష్ణువుకు భోగి పండుగ అంటే ఎంతో ఇష్టం గోదాదేవి ధనుర్మాసలో నెల రోజులపాటు చేసిన వ్రతానికి మెచ్చిస్వయంగా రంగనాథుడి దివి నుంచి భూమికి దిగి వచ్చాడట అందుకే భోగి రోజు తెల్లవారుజామున నిద్ర లేచి ఇంటి ముందు కల్లాపు చల్లి రంగురంగుల ముగ్గులు వేసి వాటి మధ్యలో గొబ్బెమ్మలు పెడతారు. భోగి పండుగ రోజున సాయంత్రం వేళలో బొమ్మల కొలువు నిర్వహిస్తారు. ఇదే రోజున చిన్నారులపై తలపై భోగి పళ్ళు పోస్తారు ఇదే రోజున బద్రి వనంలో శ్రీహరిని పిల్లాడిగా మార్చి దేవతలంతా రేగుపళ్ళతో అభిషేకం చేశారు. అవే కాలానికి అను గుణంగా వచ్చిన మార్పుల్లో భోగి పళ్ళు గా మారాయి వీటితోపాటు పూలు శనగలు కూడా కలిపి చిన్నారిపై వేయడం వల్ల ఆయురారోగ్యాలతో వర్ధిల్లుతారని చాలామంది నమ్ముతారు భోగి మంటలు అనేవి కేవలం చలి తీవ్రత నుంచి తప్పించుకుని మాత్రమే కాదు ఆరోగ్య ప్రయోజనాల కోసం కూడా వేస్తారు సంక్రాంతి పండక్కి సరిగ్గా నెల రోజు ముందు ధనుర్మాసం ప్రారంభమవుతుంది ఈ సమయంలో ఇంటి ముందు పెట్టిన గొబ్బెమ్మలు లను పిడకలుగా చేస్తారు వాటిని భోగి మంటలు వేస్తారు వీటిని కాల్చడం వల్ల గాలి శుద్ధి అవుతుంది సూక్ష్ ్మ క్రీములు నశిస్తాయి శ్వాస కోస సంబంధించిన అనేకు రోగాల నుంచి ఉపశమనం లభిస్తుంది




## ఆపదలో ఉన్న వారికి అండగా నిలవాలి మన వంతు ఆర్థిక చేయూతను అందించాలి

**ఏనుగు హనుమంతరావు**

వైరా టౌన్ జనవరి 13 (ప్రభాతవార్త)



ఆపదలో ఉన్న వారికి అండగా నిలబడి మన వంతు ఆర్థిక చేయూత అందించాలని డాక్యుమెంట్ కన్సల్టెన్సీ నిర్వాకుడు ఏనుగు హనుమంతరావు అన్నారు. ఈ సందర్భంగా హనుమంతరావు మాట్లాడుతూ ముందుగా భోగి మరియు సంక్రాంతి శుభాకాంక్షలు తెలుపుతూ ఎంతోమంది వివిధ కారణాల ద్వారా ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నారని చదువుకునే నాలెడ్జ్ ఉండి ఆర్థిక స్థోమత లేక ఎంతో మంది విద్యార్థులు వెనకబడుతున్నారని. అలాంటి వారికి మన వంతు చేతనైనంత ఆర్థిక సాయం అందించి వారికి అండగా నిలబడితే వారి భవిష్యత్తు మంచిగా ఉంటుందని ఆయన అన్నారు, రానున్న రోజుల్లో సేవా కార్యక్రమాల్లో పాల్గొంటానని డాక్యుమెంట్ రైటర్ ఏనుగు హనుమంతరావు తెలిపారు.

## గ్రామంలో సెంటర్ లైటింగ్ ని ప్రారంభించిన సర్పంచ్ శెట్టిపల్లి శ్రీనివాసరావు

వైరా రూరల్ జనవరి 13 ప్రభాతవార్త



కేజీ సిరిపురం గ్రామంలో సెంట్రల్ లైటింగ్ ని సోమవారం రాత్రి ప్రారంభించారు. గ్రామంలో ఎన్నో రోజులుగా స్థానిక సెంటర్లో సరియైన లైటింగ్ లేక గ్రామస్తులు మరియు వాహనదారులు ఇబ్బందులకు గురవుతున్నారు ఇది గమనించిన సర్పంచ్ శెట్టిపల్లి శ్రీనివాస్ ఉన్నత అధికారులతో నాయకులతో చర్చించి గ్రామంలో సెంటర్ లైటింగ్ ని ఏర్పాటు చేపించారు. అనంతరం స్థానిక సర్పంచ్ శెట్టిపల్లి శ్రీనివాసరావు కొబ్బరికాయ కొట్టి సెంట్రల్ లైటింగ్ ప్రారంభించారు. ముందు ముందు రోజుల్లో గ్రామం అభివృద్ధి చెందేలా నా వంతు కృషి చేస్తానని అన్నారు. ఉప సర్పంచ్ పుష్పవతి, మొరంపూడి మధు, పరుచూరి రామారావు, మోరంపూడి బాబు, దరిపల్లి నారాయణ, కాటమ్మ, నారపోగు వెంకటి, అయినాల కనక రత్నం పాల్గొన్నారు.

## నేడు గాంధీ చౌక్‌లో భోగి మంటలు

వైరా టౌన్ జనవరి 13 (ప్రభాతవార్త)



వైరా మున్సిపాలిటీ పరిధిలోని పాత సెంటర్ గాంధీ చౌక్ లో భోగి మరియు సంక్రాంతి సందర్భంగా కాంగ్రెస్ యువ నాయకుడు కొప్పురావురి శబరీనాద్ ఆధ్వర్యంలో ఉదయం 5 గంటలకు భోగిమంటల కార్యక్రమం ఘనంగా నిర్వహించనున్నారు. ఈ భోగి మంటలు కార్యక్రమానికి సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని కొప్పురావు శబరి తెలిపారు. ఈ సందర్భంగా శబరినాథ్ మాట్లాడుతూ సాంస్కృతి సాంప్రదాయంలు తెలిపే విధంగా ప్రతి ఒక్కరు ఎంతో ఆనందంగా ఉభయ తెలుగు రాష్ట్రాల్లో జరుపుకునే సంక్రాంతి పండగ సందర్భంగా భోగి శుభాకాంక్షలు ఆయన తెలిపారు. ఈ భోగిమంటల కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని ఆయన కోరారు.

## క్రాంతి కళాశాలలో ఘనంగా సంక్రాంతి సంబరాలు

వైరా టౌన్ జనవరి 13 (ప్రభాతవార్త)




స్థానిక ఠాగూర్ విద్యా సంస్థలైన శ్రీ క్రాంతి జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ సందర్భంగా విద్యార్థుల కు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యాసంస్థల చైర్మన్ వాసిరెడ్డి సునీత, డైరెక్టర్ సంక్రాంతి సంయోగిత మాట్లాడుతూ సంక్రాంతి పండుగ ను పురస్కరించుకొని మహిళలు వేసే ముగ్గులు భారతదేశ ఔన్నత్యాన్ని సంస్కృతిని సాంప్రదాయాలను ప్రతిబింబిస్తాయని, వాటికి కుల మత వర్ణ వర్గ బేధం ఉండదని. అలా నిర్వహించుకునే పండుగ సంక్రాంతి పండుగ అని పేర్కొంటూ విద్యార్థులను అభినందించారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతి ప్రధానోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో విద్యా సంస్థల కరెస్పాండెంట్ సంక్రాంతి రవికుమార్ ఎన్ఎస్ ఎస్ పి ఓ లింగారావు ప్రిన్సిపల్ కృష్ణారావు, నాగలక్ష్మి ్మ, మజీద్, వేణు, అధ్యాపకులు విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



## ముంబై గ్లోబల్ సమ్మిట్లో... జర్నలిస్టు బాబురావుకు ఉత్తమ ప్రశంశా పత్రం

**హ్యూమన్ రైట్స్ లో సేవలకు సత్కారం**

కొణిజర్ల జనవరి 13 ప్రభాత వార్త:



సీనియర్ జర్నలిస్ట్ ప్రముఖ దినపత్రిక రిపోర్టర్ ఇండియన్ జర్నలిస్టుల యూనియన్ ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు డాక్టర్ ఎంపీ బాబురావు ఉత్తమ ప్రశంసా పత్రం అవార్డునుఅందుకున్నారు. మంగళవారం ముంబాయిలో జిసిసి క్లబ్ వేదికగా 20 26 గ్లోబల్ సమ్మిట్ కార్యక్రమంలో భాగంగా వారికి మానవ హక్కుల పరిరక్షణ సంస్థలో తెలంగాణ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీగా సేవలందిస్తున్నందుకు గాను మానవ హక్కుల పరిరక్షణ, పేద వర్గాలకు సేవలు అందిస్తున్నందుకుగాను వారికి ఈ గౌరవం లభించింది. ఈ ప్రతిష్టాత్మమైన ప్రశంసా పత్రం అవార్డును హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా నేషనల్ ప్రెసిడెంట్ డాక్టర్ హాజ్ షేక్, నేషనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజేంద్ర సింగ్ వాలచేతుల మీదుగా అంబేద్కర్ నేషనల్ ప్రశంస పత్ర అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా బాబురావు మాట్లాడుతూ తమ సేవలకు గాను ముంబాయిలో ప్రశంస పత్ర అవార్డు అందించినటువంటి ప్రముఖులకు వివిధ వర్గాల ప్రజలకు సహకరించినటువంటి వారికి ధన్యవాదాలు తెలియజేశారు.

## శరీరం కాలిపోయి చికిత్స పొందుతున్న బాలికకు వైరా లయన్స్ క్లబ్ 10,000 ఆర్థిక సాయం

వైరా టౌన్ జనవరి 13 (ప్రభాతవార్త)

వైరాలోని ఇందిరమ్మ కాలనీకి చెందిన మునగాల సింహాద్రి సరోజినీ దంపతుల మూడేళ్ల కుమార్తె దురదృష్టవశాత్తు వేడివేడి పప్పు గిన్నె లోని పప్పు మీద పడటంతో శరీరం కాలిపోయింది. ప్రస్తుతం హైదరాబాదులో ఉస్మానియా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఆ కుటుంబానికి చిన్నారి వైద్య ఖర్చులు నిమిత్తం వైరా లయన్స్ క్లబ్ స్పందించారు. వైరాలోని శిరిడి సాయి మందిరంలో వైరా లయన్స్ క్లబ్ అధ్యక్షులు ఏడు నూతల బుచ్చి రామారావు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి లయన్స్ క్లబ్ పాస్ట్ డిస్టిక్ గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. వైరా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పదివేల నగదు సహాయాన్ని బాధిత కుటుంబ బంధువుడు మునగాల పుల్లయ్యకు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైరా లయన్స్ క్లబ్ అధ్యక్షులు ఏడు నూతల బుచ్చి రామారావు, సెక్రటరీ చెరుకూరి శ్రీనివాసరావు, కోశాధికారి గద్దె నీరజ, రీజియన్ సెక్రటరీ పెనుగొండ ఉపేంద్ర రావు, క్లబ్ సభ్యులు నల్లమోతు లక్ష్మీ ్మనారాయణ, చింతలపూడి వెంకటేశ్వరరావు, మాదినేని దుర్గాప్రసాద్, సాయిబాబా మందిర కమిటీ కోశాధికారి లగడపాటి బోసు తదితరులు పాల్గొన్నారు.



## సాంప్రదాయానికి ప్రతీక సంక్రాంతి

### - విజేతలకు బహుమతులు ప్రధానం చేసిన ఏఎంసీ చైర్మన్

**కల్లూరు, జనవరి 13, ప్రభాతవార్త:**

సంక్రాంతి సంబరాల్లో భాగంగా పేరువంచ ప్రభుత్వ పాఠశాల ఆవరణలో మంగళవారం కల్లూరు మండల పరిధిలో పేరువంచ సర్పంచ్ కీసర నిర్మలా మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీలు కోలాహలంగా సాగాయి.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏఎంసీ చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి పాల్గొని బహుమతులు ప్రధానం చేశారు .ఈ సందర్భంగా ఏఎంసీ చైర్మన్, సర్పంచ్ మాట్లాడుతూ తెలుగువారి సాంప్రదాయానికి ప్రతీక సంక్రాంతి పండుగ అని, భోగిమంటలతో, పిండి వంటలతో పండుగ మంచిగా జరుపుకోవాలని సంక్రాంతి పండుగ విశిష్టతను వివరించారు. మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని రంగురంగుల రంగవల్లులతో ప్రభుత్వ పాఠశాల ప్రాంగణాన్ని సుందరంగా తీర్చిదిద్దారు. ఈ పోటీల్లో ప్రతిభ కనబరిచిన విజేతలకు ఏఎంసీ చైర్మన్ బహుమతులు అందజేసి అభినందించారు. పోటీల్లో 25 మంది పాల్గొనగా మొదటి బహుమతి ఎం. శిరీష 5116 రూపాయలు, రెండవ బహుమతి ఎం. కల్పన 3116రూపాయలు, మూడో బహుమతి సిహెచ్. సౌమ్య 2116లు అందుకున్నారు. ముగ్గుల పోటీల్లో చిన్నారులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. అనంతరం భోగిమంట ఏర్పాటుచేసి మహిళలు ఆటపాటలతో అలరించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఉపాధ్యాయులు ఎం. డి మోలాలి, పంచాయతీ సెక్రటరీ రాజు. ఉపసర్పంచ్ పరిమి కృష్ణవేణి భరత్ , వార్డు సభ్యులు కొండపల్లి మురళీకృష్ణ, కోట బన్నీ, బడుగు వెంకటేశ్వర్లు, జోగనబోయిన పుష్పలత గోపాలరావు, మంచాల శిరోమణీ మాధవరావు, వెంకటారవమ్మ కిరణ్ నాయుడు,తిరుపతి రావు నాయకులు కొప్పుల లక్ష్మీ నారాయణ, గ్రామ పెద్దలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



## కోడి పందాలు పేకాట ఆడితే కఠిన చర్యలు..

### - గ్రామాలు విడిచి వెళ్లేవారు

### పోలీసులకు సమాచారం ఇవ్వండి...

### - ఏసీపి వసుంధరయాదవ్...



**సత్తుపల్లి జనవరి 13 ప్రభాతవార్త :**

సంక్రాంతి పండుగ పర్వదినాల పురస్కరించుకొని నియోజకవర్గంలోని ఎక్కడైనా కోడిపందాలు, పేకాట, జూదం, తదితర చట్ట వ్యతిరే కార్యక్రమాలకు పాల్పడితే కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని పోలీసులు హెచ్చరికలు జారీ చేస్తున్నారు. సంక్రాంతి పండుగ సందర్భంగా ఎక్కువ రోజులు సెలవులు ఉన్నందున, ప్రజలు తమ తమ గ్రామాలు విడిచి వెళ్లే సమయంలో ఇళ్లకు తాళాలు వేసి, ఇంట్లో ఎలాంటి విలువైన వస్తువులు పెట్టకుండా జాగ్రత్తలు తీసుకొని ఈ విషయాన్ని పోలీసు వారికి తెలియజేయాల అని కల్లూరు ఏసీపి వసుంధర యాదవ్ ఐపిఎస్ మంగళవారం పత్రికలకు తెలిపారు.కోడి పందాలు నిర్వహించడం చట్టరీత్యా నేరం,చట్టాన్ని ఉల్లంఘించి ఎవరైనా కోడి పందాలు నిర్వహిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆమె హెచ్చరించారు.సంక్రాంతి పండుగ సందర్భంగా కోడి పందాలు జరగకుండా తీసుకుంటున్న చర్యల్లో భాగంగాగతంలో కోడి పందాలు, పేకాట శిబిరాలు నిర్వహించిన వారిని బైండోవర్ చేయాలని, అదేవిధంగా వారికి కౌన్సిలింగ్ నిర్వహించాలని పోలీస్ అధికారులను ఏసిపి వసుంధర యాదవ్ ఆదేశించారు. చైనా మాంజా విక్రయించినా,వినియోగించినా కఠినచర్యలు తీసుకుంటామని ఆమె హెచ్చరించారు.సంక్రాంతి పండుగ వేళ యువత వినియోగించే చైనా మాంజా (సింథటిక్ దారం, గాజు పొడి) చాలా ప్రమాదకరం అనిఈ దారం ఉపయోగించడం వల్ల పక్షులకు, ప్రజలకు గాయాలయ్యే అవకాశం ఉందని ఏసీ పి వసుంధర యాదవ్ అన్నారు.ఎవరైనా చైనా మాంజా విక్రయించినా, వినియోగించినా జైలు శిక్ష పడే అవకాశం ఉందని, చట్టవిరుద్ధమైన చైనా మాంజా నియంత్రణకై ప్రత్యేక చర్యలు చేపట్టడం జరుగుతుందని ఎవరైనా చైనా మాంజా విక్రయిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ఏసీపీ వసుంధర యాదవ్ కోరుతున్నారు

## మంత్రి పొంగులేటిని కలిసిన వేంసూర్ సర్పంచ్ ఫక్రుద్దీన్...

**వేంసూర్,జనవరి 13,ప్రభాతవార్త:**



రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని వేంసూర్ సర్పంచ్ మహమ్మద్ ఫక్రుద్దీన్ గ్రామ ప్రజలు మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు.మంగళవారం రోజు సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ అధ్యక్షతన, ఏర్పాటు చేసిన నూతనంగా ఎన్నికైన సర్పంచ్,ఉప సర్పంచ్ ల సన్మాన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, ఖమ్మం జిల్లా పార్లమెంటు సభ్యులు రఘురాం రెడ్డి.వేంసూర్ గ్రామ సర్పంచ్ మహమ్మద్ ఫకృద్ధిన్,ఉప సర్పంచ్ ఈడ ఏడు కొండలు లను సన్మానించి ప్రజలకు మీరు చేసిన సేవలు గుర్తించి,ఆశీర్వదించి అఖండ విజయాన్ని అందించారని, గ్రామాభివృద్ధికై మీరు చేసే ప్రతి కార్యంలోనూ ప్రభుత్వం నుంచి,మా సహాయ, సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని అభినందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పుచ్చకాయల .సోమిరెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, జలీల్, గౌస్, రహీం, అమీన్, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## ప్రజాసేవకు ఎల్లప్పుడు సిద్ధం ప్రజాదరణ మరువలేనిది

### - ఓడిపోయారని కృంగిపోవడం

### - లేదు గెలిచినా ఓడినా ప్రజల వెంటే

### - బిఆర్ఎస్ నాయకుడు మాజీ ఉప సర్పంచ్ భూక్య చందులాల్



**అశ్వాపురం, ప్రభాతవార్త జనవరి 13:** అశ్వాపురం మండల ప్రజల ఆదరణ తానెల్లపుడు మరచిపోలేనని,సమస్యల పరిష్కారం కోసం ఎప్పుడు సిద్ధంగా ఉంటానని బిఆర్ఎస్ పార్టీ నాయకులు అశ్వాపురం గ్రామపంచాయతీ మాజీ ఉప సర్పంచ్ భూక్య చందులాల్ అన్నారు.మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ అశ్వాపురం గ్రామపంచాయతీ లోని ప్రజలు తనపై చూపిన ఆదరణ నేనెన్నటికి మరిచిపోనన్నారు. గడిచిన సర్పంచ్ ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ తనకు సర్పంచ్ గా పోటీ చేసేందుకు అవకాశం కల్పించిందన్నారు. పార్టీ అధికారంలో లేకపోయినప్పటికీ అధికార పార్టీ బలపరిచిన అభ్యర్థికి ధీటుగా తనను ప్రజలు ఆదరించి ఓట్లు వేశారని ఆయన సంతోషం వ్యక్తం చేశారు.ఎన్నికలలో గెలుపు ఓటములు సర్వ సాధారణమని ప్రజా తీర్పును తాను ఎల్లప్పుడూ శిరసా వహించి గౌరవిస్తానన్నారు. ఎన్నికలలో ఓటమిపాలైనందుకు కృంగిపోలేదని తనకు వచ్చిన ఓట్లను చూసి గర్వపడ్డానన్నారు.అధికార పక్షం ఓటర్లను ఎన్నో విధాలుగా ప్రలోభాలకు గురిచేసి గెలిచేందుకు అనేక వ్యూహాలు రచించినా వాటన్నింటినీ ఎదుర్కొని ప్రజలు తనకు ఓట్లు వేశారని, ఓటమిని స్పోర్టివ్ గా తీసుకొని అనునిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారం దిశగా బిఆర్ఎస్ పార్టీ అండదండలతో మరింత ఉత్సాహంతో పనిచేస్తానని, ప్రజలకు ఎప్పుడు ఎక్కడ ఏ సమస్య వచ్చినా తాను సిద్ధంగా ఉంటానని 24 గంటలు ఎప్పుడైనా తనకు సమస్య తెలియజేస్తే మీ సేవకుడుగా కంకణబద్దుడనై మీ ముందు ఉంటానన్నారు.

### - న్యాయవాద వృత్తిని చేపడుతూనే రాజకీయాల్లో చురుకైన పాత్ర

న్యాయవాద వృత్తిలో ప్రజలకు సేవ చేస్తూనే రాజకీయాల్లో కూడా చురుకైన పాత్ర పోషిస్తున్న చందులాల్ ను పలువురు ప్రశంసిస్తున్నారు. విద్యావంతుడు చిన్న వయసులోనే రాజకీయాల పట్ల మక్కువతో బిఆర్ఎస్ పార్టీ నుండి గతంలో ఉప సర్పంచ్ గా ఎన్నికై పంచాయతీ అభివృద్ధికి అనేక విధాలుగా పాటుపడిన వ్యక్తి చందు.అయితే ఇటీవల జరిగిన ఎన్నికలలో సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేసి తృటిలో ఓటమిని చవిచూసినప్పటికీ ఎక్కడ మానసికంగా కృంగిపోకుండా రెట్టింపు ఉత్సాహంతో ప్రజల మధ్యన తిరుగుతూ ఇక రానున్న రోజుల్లో ప్రజా సమస్యల పరిష్కారం కోసం పాటుపడతానని ఆయన తెలపడం మరో విశేషం. ప్రజలు ఆదరించిన తీరుకు ఎల్లప్పుడూ వారికి జవాబుదారీ గానే ఉంటానని ఈ సందర్భంగా పంచాయతీ ప్రజలకు హామీ ఇస్తున్నట్లు తెలిపారు.




## మోలాలికి మరో అరుదైన "ప్రైడ్ ఆఫ్ భారత రత్న" అవార్డు

**కల్లూరు, జనవరి 13, ప్రభాతవార్త:**



విద్యారంగంలో వినూత్న బోధనా పద్ధతులు అవలంబిస్తూ, సమాజ సేవలో విశేష కృషి చేస్తున్న మోలాలి మరో అరుదైన గౌరవాన్ని అందుకున్నారు. తెలంగాణ ప్రభుత్వ భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో, హైదరాబాద్లోని రవీంద్రభారతి ఆడిటోరియంలో జి. సి ఎస్ వల్లూరి ఫౌండేషన్ వారు నిర్వహించిన కార్యక్రమంలో మోలాలి కి "ప్రైడ్ ఆఫ్ భారత రత్న" అవార్డును ఘనంగా ప్రదానం చేశారు. ఈ కార్యక్రమం మానవ హక్కుల స్థాపనకు 77 సంవత్సరాలు పూర్తయిన సందర్భం మరియు స్వామి వివేకానంద జయంతి పురస్కరించుకొని నిర్వహించబడింది. గణిత బోధనలో నూతన ఆలోచనలు, సులభమైన బోధనా పద్ధతులు అమలు చేస్తూ, ప్రత్యేకంగా మ్యాథ్స్ ల్యాబ్ ఏర్పాటు చేసి, విద్యార్థులలో గణితం పట్ల ఉన్న భయాన్ని తొలగించి, గణితాభ్యాసంపై ఆసక్తిని పెంపొందించినందుకు మోలాలి సేవలను గుర్తించి ఈ అవార్డుకు ఎంపిక చేశారు. అదే విధంగా, విద్యతో పాటు భక్తి, సేవా భావం, ఆధ్యాత్మికత, సామాజిక సేవ, ఆరోగ్య సంరక్షణ (హెల్త్ కేర్) వంటి అంశాలపై సమాజంలో అవగాహన కల్పిస్తూ చేస్తున్న నిరంతర సేవలు కూడా ఈ గౌరవానికి ప్రధాన కారణంగా నిలిచాయి. ఈ ప్రతిష్టాత్మక అవార్డును కేంద్ర ప్రభుత్వ మాజీ మంత్రి సముద్రాల వేణుగోపాల చారి, తెలంగాణ సినిమా చాంబర్ చైర్మన్ పి. రామకృష్ణ గౌడ్ జి సి ఎస్ వల్లూరి ఫౌండేషన్ నేషనల్ చైర్మన్ శ్రీనివాస రాజు, దైవజ్ఞ శర్మ కలిసి 11012026 తేదీన మోలాలి చేతికి అందజేశారు. ఈ సందర్భంగా మోలాలి ని విద్యార్థులు, తల్లిదండ్రులు, సహోద్యోగులు, అలాగే పెరువంచ గ్రామ సర్పంచ్ కీసర నిర్మల మోహన్ రెడ్డి హృదయపూర్వకంగా అభినందించారు. మోలాలి సేవలు భవిష్యత్తు తరాలకు ఆదర్శంగా నిలవాలని పలువురు ప్రశంసించారు.

## మంత్రి పొంగులేటిని కలిసిన సింగరేణి జిఎం...

**సత్తుపల్లి జనవరి 13 ప్రభాతవార్త :**

రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని సత్తుపల్లి సింగరేణి ఏరియా జనరల్ మేనేజర్ మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. సత్తుపల్లి నియోజకవర్గ స్థాయిలోని నూతన సర్పంచుల సన్మానోత్సవానికి మంగళవారం రాణిసెలబ్రేషన్ ఫంక్షన్ హాల్ కు వచ్చిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని ఇటీవల నూతనంగా సత్తుపల్లి ఏరియాగా ఏర్పడిన సింగరేణి జనరల్ మేనేజర్ చింతల శ్రీనివాస్ కలుసుకొని మంత్రికి శాలువాగప్పి పరిచయం చేసుకున్నారు. రాష్ట్రంలోని సత్తుపల్లి సింగరేణి ఏరియా అత్యధిక బొగ్గు ఉత్పత్తి సాధించి అధిక లాభాలు గడించి సంస్థ మంచిపేరు తెచ్చు కొనేలాగా కృషి చేయాలని నూతన జీఎం చింతల శ్రీనివాసుని మంత్రి పొంగిలేటి కోరారు. జిఎంతోపాటు కిష్టారం ప్రాజెక్టు అధికారి సునీల్ వర్మ, ఎస్టేట్ అధికారి తావూరియా నాయక్, సింగరేణి అధికారి పానుగంటి రాంబాబు తదితరులు ఉన్నారు.



# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



దమ్మపేట రూరల్ జనవరి 13 ప్రభాతవార్త

:పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం మండల పరిధిలో నాగుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం ప్రధానోపాధ్యాయురాలు సరళ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో 20002001 విద్యార్థిని, విద్యార్థులు ఆనాటి గత స్మృతులను ఆప్యాయంగా పంచుకున్నారు. స్నేహితులందరూ ఒకే కొన్ని సంవత్సరాల తర్వాత ఒకే చోట కలుసుకోవడంతో ఆనందంగా గడిపారు.తమతో చదువుకున్న స్నేహితురాలు చంద్రమ్మ మృతి చెందడంతో ఆమె కుమార్తెకు రూ :65 నగదును అందించారు. చంద్రమ్మ కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఆనాటి ఉపాధ్యాయులు సత్యనారాయణ రెడ్డి, ఆచారి, అజయ్ కుమారులు పాల్గొన్నారు.

# 16న పట్టుకున్న ఇసుక వేలం

తల్లాడ, జనవరి 13, ప్రభాతవార్త

ఈ నెల 16వ తేదీన తల్లాడ తహశీల్దార్ కార్యాలయంలో పట్టుకున్న ఇసుక వేలం నిర్వహిస్తున్నట్లు తహశీల్దార్ టి. కరుణాకర్‌రెడ్డి వెల్లడించారు. ఇటీవల పోలీస్‌లు పట్టుకుని కోర్టుకు తరలించారు. ఈ మేరకు వేలంలో పాల్గొనే వారు రూ. 10 వేలు డిపాజిట్ చెల్లించి వేలంలో పాల్గొనాలని ఉదయం 11 గంటలకు జరిగే వేలంలో హాజరు కావాలని కోరారు.

# బహుమతులు అందజేత

తల్లాడ, జనవరి 13, ప్రభాతవార్త



మండల పరిధిలోని బిల్లుపాడు గ్రామంలో దివంగత జక్కంపూడి కృష్ణమూర్తి తనయుడు కిషోర్ ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకుని ముగ్గుల పోటీలు నిర్వహించారు. జక్కంపూడి కృష్ణమూర్తి, నల్లమోతు లక్ష్మణరావు మాలతి జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు విజేతలకు బహుమతులందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు పెరిక కృష్ణవేణి, తోట రామారావు, దివెల వెంకటేశ్వరరావు, నునావత్ వెంకటేశ్వర్లు, రుద్రాక్ష నరసింహాచారి, దివెల కృష్ణయ్య, సామినేని రామప్పారావు, జక్కంపూడి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ బహిరంగ సభ వాల్ పోస్టర్ల ఆవిష్కరణ




నాంపల్లి, జనవరి13, ప్రభాతవార్త:

సిపిఐ వందేళ్ల శతాబ్ది ఉత్సవాల ముగింపు సభ ఈనెల 18వ తేదీన ఖమ్మంలో జరిగే భారీ బహిరంగ సభకు లక్షలాదిమంది తరలిరావాలని సిపిఐ పార్టీ మండల కార్యదర్శి నుదనబోయిన రమేష్ పిలుపునిచ్చారు.నాంపల్లి మండల కేంద్రం చౌరస్తానందు మంగళవారం సభ పోస్టర్లను ఆయన ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ భారత గడ్డపై శతవసంత ఉత్సవాలు దేశవ్యాప్తంగా ఉత్సాహపూరితంగా జరుగుతున్నాయన్నారు. ఈ శతాబ్ద కాలంలో ఎన్నో పోరాటాలు,ఎన్నెన్నో త్యాగాలు,ఎంతోమంది అమరవీరుల రక్త తర్పణతో ఎన్నో విజయాలు సాధించి భారత దేశ రాజకీయ చరిత్రలో సిపిఐ తనకంటూ ఒక ప్రత్యేక స్థానం సంపాదించుకున్నది.భూమికోసం, భుక్తి కోసం,వెట్టి చాకిరి విముక్తికై జరిగిన మహత్తర తెలంగాణ సాయుధ పోరాటంలో నాలుగున్నర వేల మంది ప్రాణ త్యాగాలతో మూడు వేల గ్రామాల విముక్తి,10 లక్షల ఎకరాల భూమిని పంచిన చరిత్ర భారత కమ్యూనిస్ట్ పార్టీది అని అన్నారు.

# సర్పంచ్‌లను సన్మానించిన మంత్రి, ఎమ్మెల్యే



తల్లాడ, జనవరి 13, ప్రభాతవార్త

తల్లాడ మండలంలో కాంగ్రెస్ నుండి విజయం సాధించిన సర్పంచ్‌లు గుర్రం శ్రీనివాసరావు, కటికి కిరణ్‌కుమార్, తోట రామారావు, దివెల వెంకటేశ్వరరావు సర్పంచ్‌లను రెవెన్యూ శాఖా మంత్రి పొంగులేటి



శ్రీనివాసరెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ఘనంగా సన్మానించి, జ్ఞాపికలు అందజేశారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ప్రజలు ఏ లక్ష్యం కోసం అయితే వారిని ఎన్నుకున్నారో ఆ లక్ష్యం నెరవేరడం కోసం ప్రజల మధ్యలో ఉండి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాపా సుధాకర్, దగ్గుల రఘుపతిరెడ్డి, జక్కంపూడి కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# సిరిపురం మేజర్‌కు గండి



తల్లాడ, జనవరి 13, ప్రభాతవార్త

ఏన్కూరు ప్రధాన కాలువ నుండి సిరిపురం మేజర్ కాలువ కు గండిపడి నీరు వృధాగా పోతున్నాయి. సాగునీటి కోసం రైతులు ఆందోళన చేస్తుండగా మంగళవారం సాయంత్రం ఏన్కూరు, గోపాలపేట మధ్యలో సిరిపురం మేజర్‌కు గండిపడటంతో నీళ్లు వృధాగా పోతున్నాయి. దీంతో రైతులు త్వరితగతిన గండి పూడ్చి దిగువ రైతులకు నీరు అందేలా చొరవ చూపాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు.

# మూడు టిప్పర్లు పట్టివేత...?

తల్లాడ, జనవరి 13, ప్రభాతవార్త



నరసింహారావుపేట సమీపంలో నుండి అక్రమంగా మట్టి తరలిస్తున్న మూడు టిప్పర్లను తల్లాడ పోలీస్‌లు స్వాధీనం చేసుకున్నారు. అనుమతి లేకుండా మట్టిని తరలిస్తున్నారని పోలీస్‌లకు సమాచారం అందినట్లు తెలిసింది. దీంతో వారు టిప్పర్లను స్వాధీనం చేసుకున్నారు. అయితే నర్సింహారావుపేటలో ఉన్న ఒక క్వారి యజమానికి చెందిన మూడు టిప్పర్లుగా భావిస్తున్నారు.




# పురాతన వస్తువులను పరిశీలించిన పురావస్తుశాఖ ఏడీ

నేలకొండపల్లి, జనవరి 13 ప్రభాతవార్త:



నేలకొండపల్లి లోని బౌద్ధక్షేత్రం వద్ద జరుగుతున్న పనులలో భాగంగా లభించిన అతి పురాతన వస్తువులను రాష్ట్ర పురావస్తు శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ డి.బుజ్జి మంగళవారం పరిశీలించారు. ఇటీవల బయటపడ్డ వస్తువులను పరిశీలించారు. వీటి యొక్క విశిష్టత గురించి సంబంధిత అధికారులకు వివరించారు. ఈ సందర్భంగా పురావస్తు శాఖ ఏడీ బుజ్జి మాట్లాడుతూ బౌద్ధక్షేత్రం వద్ద జరుగుతున్న పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేసేందుకు తగిన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఇక్కడ బయటపడ్డ వస్తువులను భద్రపరుస్తున్నట్లు చెప్పారు.

# 28 న కోదండరామ్ పర్యటన ను విజయవంతం చేయండి

నేలకొండపల్లి, జనవరి 13 ప్రభాతవార్త:



ఈ నెల 28వ తేదీన తెలంగాణ జన సమితి వ్యవస్థాపకులు, ఎమ్మెల్సీ కోదండరామ్ జరువనున్న జిల్లా పర్యటనను విజయవంతం చేయాలని ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోపగాని శంకరరావు వెల్లడించారు. మంగళవారం విలేకరుల సమావేశంలో గోపగాని శంకరరావు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారులకు ఎన్నికల ముందు కాంగ్రెస్ ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని చెప్పారు. ఎన్నికల ముందు ఉద్యమకారుల పై చూపిన శ్రద్ధ ప్రస్తుతం చూపకపోవటం దారుణం అన్నారు. ఇచ్చిన హామీలను అమలు చేయాలని, క్షేత్ర స్థాయిలో ఉద్యమాలకు శ్రీకారం చుడుతున్నట్లు చెప్పారు. ఈ నెల 28న నేలకొండపల్లి నందు టీజేఎస్ జిల్లా జనరల్ బాడీ సమావేశంను నిర్వహించనునట్లు చెప్పారు. ఈ సమావేశంకు తెలంగాణ జన సమితి వ్యవస్థాపకులు, ఎమ్మెల్సీ కోదండరామ్ తో పాటు రాష్ట్ర నాయకులు హాజరవుతున్నట్లు ఆయన తెలిపారు.

# ఘనంగా అనాసాగరంలో సంక్రాంతి ముగ్గుల పోటీలు

నేలకొండపల్లి, జనవరి 13 ప్రభాతవార్త:



సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని అనాసాగరం గ్రామం నందు మంగళవారం సిపిఎం గ్రామ శాఖ, గ్రామ పంచాయతీ పాలకవర్గం, ఐద్వా మండల కమిటీ ఆధ్వర్యంలో సంక్రాంతి ముగ్గుల పోటీలను ఘనంగా నిర్వహించారు. ఈ పోటీలలో మొదటి బహుమతిని ఎడ్ల వర్షిత, రెండో బహుమతిని రాయపాటి మరియమ్మ, మూడో బహుమతిని ఊటుకూరి విజయలక్ష్మి గెలుచుకున్నారు. పోటీలలో గెలుపొందిన విజేతలకు గ్రామ సర్పంచ్ బొడ్డు రాంబాబు, ఐద్వా జిల్లా నాయకురాలు బెల్లం లక్ష్మి బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, సిపిఎం జిల్లా నాయకులు గుడవర్తి నాగేశ్వరరావు, మండల నాయకులు ఎడ్ల తిరుపతిరావు, గ్రామ ఉపసర్పంచ్ షేక్. మదార్ సాహెబ్, పాలకవర్గ సభ్యులు కోడి నాగమణి, బొడ్డు మధు, రాయపాటి సిద్దు, బొడ్డు నాగమణి, నోములు సైదమ్మ, వంగూరి మోనిక, గడిపూడి స్వామి తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు సహకరించాలి

## రోడ్డు భద్రతపై అవగాహనా కార్యక్రమాలు

### జిల్లా ఎస్పీ రోహిత్ రాజు



**కొత్తగూడెం క్రైమ్, జనవరి 13 ప్రభాతవార్త:** ప్రతి ఒక్కరూ స్వీయ క్రమశిక్షణతో రోడ్డు ప్రమాదాల నివారణకు సహకరించాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు అన్నారు. సుజాతనగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో కొత్తగూడెం సబ్ డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో ఖిఅరైవ్అలివ్ఖి కార్యక్రమం ప్రారంభోత్సవం నిర్వహించారు. రాష్ట్రంలో రోడ్డు ప్రమాదాలను గణనీయంగా తగ్గించి ప్రజల ప్రాణాలను కాపాడాలనే దృఢ సంకల్పంతో రాష్ట్ర వ్యాప్తంగా పోలీసు, రవాణా, ఆరోగ్య శాఖల ఆధ్వర్యంలో అవగాహన కల్పించడం కోసం ఏర్పాటు చేసిన వినూత్న కార్యక్రమమే ఖిఅరైవ్అలివ్2026ఖి అని జిల్లా ఎస్పీ అన్నారు. రోడ్డు ప్రమాదాలను నియంత్రిొచడానికి ప్రజలకు అవగాహన కల్పించడానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన ఖిఅరైవ్అలివ్ఖి కార్యక్రమాన్ని జిల్లాలో మంగళవారం నాడు సుజాతనగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా ఎస్పీ రోహిత్ రాజు పాల్గొన్నారు. కొత్తగూడెం సబ్ డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమంలో సుజాతనగర్ మండల పరిసర ప్రాంతాల ప్రజలు,ప్రజా ప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ... హెల్మెట్ వినియోగం, సీటు బెల్ట్ ప్రాధాన్యత, డిఫెన్సివ్ డ్రైవింగ్ నియమాల గురించి వివరించారు. రోడ్డు భద్రతా నియమాలను పాటించడంలో స్వీయ క్రమశిక్షణ కలిగి ఉంటే చాలావరకు రోడ్డు ప్రమాదాలను అరికట్టవచ్చని అన్నారు. రోడ్డుపై విధులలో పోలీసులు ఉన్నా, లేకపోయినా వాహనాలను నడిపేటప్పుడు నియమ, నిబంధనలను ప్రతి ఒక్కరూ కచ్చితంగా పాటించాలని కోరారు. జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ నిబంధనలను గౌరవించి తమ ప్రాణ భద్రతతో పాటు,ఇతరుల భద్రతకు కూడా సహకరించాలని జిల్లా ఎస్పీ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. డ్రంక్ అండ్ డ్రైవ్, ర్యాష్ డ్రైవింగ్, సెల్‌ఫోన్ డ్రైవింగ్, రాంగ్ రూట్, సిగ్నల్ జంపింగ్, ఓవర్ లోడ్ వలన కలిగే ప్రమాదాల గురించి వివరించారు. అనంతరం సుజాతనగర్ పరిధిలో రోడ్డు ప్రమాదాలకు గురై ప్రాణాలు కోల్పోయిన బాధిత కుటుంబ సభ్యులు వారి ప్రస్తుత పరిస్థితిని అక్కడ పాల్గొన్న ప్రజలకు వివరించారు. అనంతరం ఈ కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు, ప్రజలు, ప్రజా ప్రతినిధులు రోడ్డు భద్రతా నియమాల ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డీఎస్పీ రెహమాన్, ట్రైనీ ఆర్డీఓ మురళి, జిల్లా రవాణాధికారి భూషితా రెడ్డి, ఆర్టీసి డిఎం రాజ్యలక్షి ్మ, ఎంఆర్ఓ కృష్ణ, మోటారు వాహనాల అధికారులు వెంకట రమణ, వెంకట పుల్లయ్య, వైద్యారోగ్య శాఖ అధికారులు, సీఐలు ప్రతాప్, శ్రీలక్షి ్మ, వెంకటేశ్వర్లు, సుజాతనగర్ ఎస్సై రమాదేవి, ఎస్సైలు రమణారెడ్డి, ప్రవీణ్, రవి తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగులకు ఉచిత శిక్షణ, ఉపాధి

**కొత్తగూడెం, జనవరి 13 ప్రభాతవార్త:** జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులకు నేషనల్ అకాడమీ ఆఫ్ కనస్ట్రక్షన్స్ ఆధ్వర్యంలో పలు రంగాల్లో ఉచిత శిక్షణను అందించి ఉపాధి అవకాశాలు కల్పించనున్నట్లు న్యాక్ అసిస్టెంట్ డైరెక్టర్ కే. వెంకట రాజు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. 18 నుండి 35 సం.లు కలిగిన యువతీ యువకులు ఈ ఉచిత శిక్షణకు అర్హులన్నారు. సర్వేయర్, కనస్ట్రక్షన్, ఎలక్ట్రిషన్, ప్లంబర్ జనరల్, పెయింటర్, డెకరేటర్ వంటి వాటిపై 90 రోజుల పాటు శిక్షణను అందించి నూటికి నూరు శాతం ఉపాధి కల్పిస్తామన్నారు. సర్వేయర్కు ఇంటర్ పాస్, ఐటిఐ పాసై ఉండాలని, కనస్ట్రక్షన్, ఎలక్ట్రిషన్కు పదో తరగతి ఆ పైన, మిగతా వాటికి 7వ తరగతి ఆ పై చదువులున్న వారు అర్హులని తెలిపారు. శిక్షణా కాలంలో ఉచిత యూనిఫాం, షూ, హెల్మెట్, స్టేషనరీ ఇస్తారని, శిక్షణ అనంతరం న్యాక్ సర్టిఫికెట్ ఇస్తారని, ఉచిత భోజనంతో పాటు హాస్టల్ సదుపాయం ఉంటుందని చెప్పారు. అదే విధంగా గల్ఫ్ దేశాల్లో ఉద్యోగాలు చేసుకునేందుకు కూడా అవకాశం ఉంటుందన్నారు. శిక్షణా కాలంలో స్పోకెన్ ఇంగ్లీష్, సాఫ్ట్ స్కిల్స్, కంప్యూటర్ ట్రైనింగ్ కూడా ఇస్తారని, పూర్తి వివరాల కోసం యూత్ ట్రైనింగ్ సెంటర్, కొత్తగూడెం రోడ్, సుదిమళ్ల, ఇల్లెందు, 9849248650, 98074674319 నెంబర్లను సంప్రదించాలని సూచించారు. ఆసక్తి గల వారు ఈనెల 19 తేది లోపు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

# గృహ అవసరాల గ్యాస్ అమ్మకం లో పాల్వంచ మొదటి స్థానం



## అభినందించిన కలెక్టర్

**పాల్వంచ టౌన్, జనవరి 13 ప్రభాతవార్త:** హెచ్ పిసిఎల్ కంపెనీ విజయవాడ రీజినల్ కార్యలయం రీజినల్ ఆధ్వర్యంలో రీజినల్ మేనేజర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఎల్ పి జి డిస్ట్రిబ్యూటర్స్ సమీక్షా సమావేశంలో ఎల్ పి జి డిస్ట్రిబ్యూషన్ అన్ని విభగాల్లో రీజినల్ పరిధిలో డోమెస్టిక్ సిలిండర్స్ సేల్స్ చేసినాందుకు గాను పాల్వంచ ఎల్ పి జి సెంటర్ మేనేజర్ ఆనంతుల లక్ష్మి నారాయణ కి రీజినల్ మేనేజర్ పంకజ్ చౌదురి, డి. జి. యం. రాహుల్ సింఘ్, ఏరియా సేల్స్ మేనేజర్ పవన్ నరేష్ నుండి ఉత్తమ ప్రతిభ కనపరచ్చినందుకు అవార్డు అందుకున్నారు. మేనేజర్ లక్ష్మి నారాయణ నీ పంకాజ్ చౌదరి ప్రత్యేకించి అభినందించారు. రీజినల్ పరిధిలో ఒక ప్రభుత్వ అధికారి ఉత్తమ అవార్డు దక్కించుకోవడం చాలా అరుదని తెలిపారు. అదేవిధంగా మిగతా డిస్ట్రిబ్యూటట్స్ నీ పాల్వంచ ఎల్ పి జి సెంటర్ నీ ఆదర్శంగా తీసుకోవాలని తెలిపారు. రీజినల్ పరిధిలో ఇంతా కంపిటిషన్ వున్నా డిస్ట్రిబ్యూటర్స్ లో మన భద్రాద్రి జిల్లా పాల్వంచ పౌర సరఫరా సంస్థ ఎల్ పి జి సెంటర్ కి ఉత్తమ అవార్డు రావడంతో మేనేజర్ ఆనంతుల లక్షీ ్మనారాయణ ప్రత్యేకించి అభినందించిన జిల్లా కలెక్టర్ జీతేష్ వి పాటిల్, అదనపు కలెక్టర్ వేణుగోపాల్. అనంతరం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ , అదనపు కలెక్టర్ వేణుగోపాల్ మాట్లాడుతూ.... గ్యాస్ వినియోగదారులకు సకాలంలో సరఫరా అయ్యేటట్లు, గ్యాస్ వల్ల ప్రమాదాలు జరగ కుండా తగు జాగ్రత్తలు ఎప్పటికప్పుడు తెలిసేలా చర్యలు తీసుకొవ్వాలని తెలియచేశారు. భవిష్యత్తులో కూడా గ్యాస్ వినియోగదారులకు సకాలం లో గ్యాస్ సరఫరా చేస్తూ ఇలాంటి ఉత్తమ అవార్డులు, పురస్కారాలు హెచ్. పి. సి. యల్. వారినుండి తీసుకొవాలని తీసుకోవాలని ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమం లో డి. సి. యస్. ఓ. ప్రేమ్ కుమార్, పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ త్రినాద్ బాబు, హెచ్ పి గ్యాస్ మేనేజర్, ఆనంతుల లక్షీ ్మ నారాయణ, కంప్యూటరు ఆపేరేటర్లు రజిత, నరేష్, మెకానిక్ ప్రకాష్‌లు పాల్గొన్నారు.

# శ్రీరాం నగర్ ఎల్ ఐ జి ఫ్లాట్లకు 20 వరకు దరఖాస్తుల స్వీకరణ

## 23న లాటరీ ద్వారా కేటాయింపు

**ఖమ్మం, జనవరి 13, ప్రభాత వార్త:** స్థానిక శ్రీరాం నగర్ లో సుప్రభాత్ ఇన్ ఫ్రా ప్రాజెక్టు వారి భాగస్వామ్యంతో హౌసింగ్ బోర్డు నిర్మించిన ఎల్ ఐ జి ఫ్లాట్ల కోసం జనవరి 20 వ తేదీ వరకు దరఖాస్తులను స్వీకరిస్తామని, 23 వ తేదీన లాటరీ ద్వారా కేటాయిస్తామని హౌసింగ్ బోర్డు చీఫ్ ఇంజనీర్ జి.వి.రమణా రెడ్డి తెలిపారు. ఈ ఫ్లాట్లను అల్పాదాయ వర్గాల ప్రజలకు మాత్రమే కేటాయించాలన్న ప్రభుత్వం నిర్ణయం మేరకు, ప్రజల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తూ డిసెంబర్ నెలలో నోటిఫికేషన్ విడుదల చేసిన సంగతి తెలిసిందే. ఈ నెల 10 వ తేదీన వీటికి లాటరీ నిర్వహించాల్సి ఉన్నప్పటికీ అనివార్య కారణాల వల్ల వాయిదా వేశారు. ఈ ప్రాజెక్టులోని ఎల్ ఐ జి ఫ్లాట్లకు సంబంధించిన అప్రోచ్ రోడ్డు విషయంలో ఏర్పడిన సమస్య కారణంగా , అనేక మంది దరఖాస్తు చేయడానికి ముందుకు రాలేదని, ఈ నేపథ్యంలో ఫ్లాట్ల కేటాయింపు ప్రక్రియను తాత్కాలికంగా వాయిదా వేసి, సుప్రభాత్ ప్రాజెక్టు నుంచే ఎల్ ఐ జి బ్లాక్ లకు రాకపోకలు సాగించేందుకు వీలుగా, కొన్ని కట్టడాలను అధికారులు కూల్చి వేశారని తెలిపారు. అర్హులైన వారి నుండి మరోసారి దరఖాస్తులను స్వీకరిస్తున్నామని చీఫ్ ఇంజనీర్ పేర్కొన్నారు. ఆసక్తి ఉన్న వారు జనవరి 20 వరకు మీ సేవా కేంద్రాల్లో తమ దరఖాస్తులను సమర్పించవచ్చన్నారు. కేటాయింపు ప్రక్రియకు సంబంధించిన లాటరీని బ్లాక్ ల వారీగా కాకుండా ఈ ప్రాజెక్టులోని అన్ని ఫ్లాట్లకు కలిపి ఒకేసారి నిర్వహిస్తామన్నారు. తమకు నచ్చిన బ్లాక్ పేరును దరఖాస్తులో పొందుపరచాల్సిన అవసరం లేదని తెలియచేశారు. సుదీర్ఘ కాలం తరువాత అల్పాదాయ వర్గాల ప్రజల కోసమే ప్రత్యేకంగా అందుబాటులోకి తెచ్చిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# ఎండ్లూరి సాహిత్య సమాలోచన జాతీయ సెమినార్ పోస్టర్ ఆవిష్కరణ

## అభినందించిన మంత్రి తుమ్మల

**ఖమ్మం, కల్చరల్ జనవరి 13 ప్రభాతవార్త:**



ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల వారు నిర్వహించే "ఆచార్య ఎండ్లూరి సుధాకర్ సాహిత్యం సమాలోచన జాతీయ సదస్సు" పోస్టర్ ను తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు మంగళవారం ఆవిష్కరించారు. ఈ నెల 21 , 22 తేదీలలో రాణి రుద్రమదేవి ఆడిటోరియం, ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల నందు జరగబోయే ఆచార్య ఎండ్లూరి సుధాకర్ సాహిత్యం సమాలోచన పోస్టర్ ను ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ సుధాకర్ జాతీయ సదస్సు జరగటం చాలా ఆనందించదగినది. సుధాకర్ సాహిత్యం సమాజంలో విస్తృతంగా ప్రచారాన్ని కల్పించవలసినటువంటి అవసరం ఉంది. ఆయన సాహిత్యాన్ని ప్రజలకు, విద్యార్థులకు పరిచయం చేయాలనే సంకల్పంతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన కళాశాల ప్రిన్సిపల్ని, తెలుగు విభాగం వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బానోతు రెడ్డి, ప్రముఖ విద్యావేత్త మువ్వా శ్రీనివాసరావు, ప్రవేట్ స్కూల్స్ యాజమాన్యాల జిల్లా అధ్యక్షులు కాంతారావ, సదస్సు కన్వీనర్ ఆచార్య చేకూరి రమేష్, ఆర్గనైజింగ్ సెక్రెటరీ డాక్టర్ పగిడిపల్లి వెంకటేశ్వర్లు, కో కన్వీనర్ పేరెల్లి శ్రీను, సహచర అధ్యాపకులు, పాల్గొన్నారు.

